

కరాటే టోర్నీలో సౌతిండియా విద్యార్థుల ప్రతిభ

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

జడ్చర్ల పట్టణంలో శనివారం జీకే మాస్టర్ షోటోకాన్ కరాటే డూ ఇండియా ఆధ్వర్యంలో జరిగిన 12వ సౌత్ ఇండియన్ ఇన్విటేషనల్ కరాటే చాంపియన్ షిప్ లో జిల్లా కేంద్రంలోని ఏనుగొండ శ్రీచైతన్య సెంట్రల్ స్కూల్, ఎస్ఆర్ నగర్ కరాటే శిక్షణ తరగతులకు చెందిన విద్యార్థులు ప్రతిభచాటి పతకాలు సాధించినట్లు కరాటే మాస్టర్లు నవీన్ కుమార్, సాయిరాం రాథోడ్ తెలిపారు. ఈ పోటీల్లో 24 మంది విద్యార్థులు పాల్గొని వివిధ విభాగాల్లో 11 మంది బంగారు పతకాలు, 7 మంది రజతం, 6 మంది విద్యార్థులు కాంస్య పతకాలు సాధించినట్లు తెలిపారు. విద్యార్థులకు జీకే షోటోకాన్ కరాటే డూ ఇండియా ఫౌండర్ జి.కృష్ణయ్య ఇతర సీనియర్ కరాటే మాస్టర్లు మెడల్స్, సర్టిఫికెట్లు అందజేసినట్లు తెలిపారు.

నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1
ఆదివారం 8 జనవరి 2023



100 ఏండ్ల చరిత్ర ఉమామహేశ్వరం

- తెలంగాణా సుప్రశిద్ధ శివ క్షేత్రాలలో ఉమామహేశ్వరం
- ఉభయ రాష్ట్రాల నుండే కాక ఇతర రాష్ట్రాల నుండి భక్తులు హాజరు

నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్

ఉమామహేశ్వరం నాగర్‌కర్నూల్ జిల్లా,అచ్చంపేట మండలంలోని రంగాపూర్ గ్రామ పంచాయతీలో నల్లమల అటవీ ప్రాంతంలో ఉన్న ప్రముఖ పుణ్య క్షేత్రం. స్వయం భూలింగం, సుమారు 500 అడుగుల ఎత్తులో కొండదరికి ఒక మహాశిల ముందుకు వచ్చి దానికి క్రింద మహేశ్వరుడి ఆలయాన్ని తీర్చిదిద్దినది. సహజ సిద్ధమైన ప్రకృతి ఒడిలో నుండి వచ్చిన స్వచ్ఛమైన పవిత్ర క్షేత్రాలలో ఒకటి. శివుడు ఉమామహేశ్వరునిగా, పార్వతీదేవి ఉమాదేవిగా కొలువు దీరిన ప్రాంతంగా ఈ క్షేత్రం కొన్ని వందల సంవత్సరాలుగా ప్రఖ్యాతిగాంచినది. ఈ క్షేత్రాన్ని 1376లో మాధవ నాయకుడు నిర్మించారని ఛారిత్రక ఆధారాల ద్వారా తెలుస్తున్నది. అలాగే ఇక్ష్వాకులు, కాకతీయుల కాలంలో ఈ క్షేత్రం ప్రముఖ శివక్షేత్రంగా విరాజిల్లిందని తెలుస్తోంది. ప్రధాన ఆలయానికి ముందు ధ్వజస్తంభం దర్శనిమిస్తుంది. పంచలోహాలతో నిర్మితమైన ప్రస్తుత ధ్వజస్తంబాన్ని సృంగేరి శంకరాచార్య పీఠాధిపతి విద్యాతీర్థ స్వాముల వారు ప్రతిష్టించారు. అంతకుముందు 1755 సంవత్సరంలో ఒక వైశ్య భక్తుడు ఈ ధ్వజస్థంభాన్ని ప్రతిశ్టించినట్లు చారిత్రక ఆధారల ద్వారా తెలుస్తున్నది. 1407లో బ్యైరోజు నర్సింహ్మా అనే వ్యక్తి ద్వారం చేయించి శాసనాలు చెక్కించినట్లు శాసనాల ద్వారా ఇక్కడ తెలుస్తుంది. ఆలయంలో సాక్షి గణపతి, ఉమాదేవి శ్రీ చక్ర సమేతంగా కొలువై వున్నారు.





అయ్యప్ప స్వామి వారు 18మెట్లతో వేంచేసి వున్నారు. ఆలయ ప్రాంగణంలో రుద్రధార, పాపనాశినిలు కలవు. ఇక్కడికి కొండచరియల క్రింది నుండి చెట్ల వేర్ల క్రిందుగా ప్రకృతి సిద్ధంగా నిరంతరం ప్రవహించే నీరు మహిమాన్వితమని, రోగాలను ఇట్టే నయంచేసే శక్తి ఈ నీటికి వుందని భక్తులు నమ్ముతుంటారు. చాలుక్యరాజుల కాలానికి చెందిన శాసనాలు, శిల్పుల పనితనం ఆలయ ప్రాకారాలపై భక్తులకు స్పష్టంగా కనిపిస్తాయి. అందమైన నల్లరాతి మీద అత్యంత అద్భుతంగా చెక్కిన శిల్లాలతో కూడిన స్థంభాలు ప్రధాన ఆలయంలో ఉన్నాయి. హైదరాబాద్ నుంచి శ్రీశైలం వెళ్ళు ప్రధాన రహదారిపై 140 కిలో మీటర్ల దూరంలో డిరడి, అచ్చంపేట మీదుగా, జిల్లా కేంద్రానికి 60 కిలో మీటర్ల దూరంలో, మండల కేంద్రానికి 14 కిలో మీటర్ల దూరంలో సుందరమైన కొండలు, కోనలు, వాటి నడుమ ప్రశాంతతకు వేదికలా వున్న ఈ దివ్యక్షేత్రాన్ని చేరుకోవచ్చు. ఈ దేవాలయం కొండలలో పై నుంచి చూస్తే సర్పాకారంలో మిళితమై ఉంటుంది. ఇక్కడ సంవత్సరమంతా కూడా నీరు కొండలలో నుండి ఎప్పటికీ సజీవ జలంలా జాలువారుతూ ఉంటుంది. కాకతీయుల కాలం నాటి పండితారాధ్య చరిత్రలో ఈ క్షేత్రం గురించి వివరించబడిన ప్రకారం క్రీ.శ. 14వ శతాబ్దిలోని మాదానాయుడు కొండపైకి వెళ్ళేందుకు మెట్లను నిర్మించాడని చేప్పారు. కీర్తిశేషులు మర్యాద గోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో దిన దిన ప్రవర్తమానంగా ఆలయం పలు అభివృద్ధికి నోచుకొని భక్తుల మదిలో నిలిచిపోయారు. ఉమామహేశ్వర క్షేత్రంలో తన విగ్రహాన్ని ప్రతిష్టించడం అతని కృషికి నిలువెత్తు అద్దం. ప్రతి సంవత్సరం జనవరి 15 నుంచి 7 రోజుల పాటు ఈ క్షేత్రంలో ఉత్సవాలు నిర్వహిస్తారు. కొండ మొత్తం కూడా అర్థ చంద్రాకారంలో ఉంటుంది. ఇక్కడ వున్న పాపనాశిని నుంచి నిరంతరం ధారలుగా ఒకే చోట నుండి నీరు ప్రవహిస్తు ఉంటుంది. ఇక్కడి పాపనాశినిలోకి నీరు ఎక్కడి నుండి వస్తుందే ఎవ్వరు కనిపెట్టలేకపోవడం ఇప్పటికి అంతుపట్టని రహస్యంగానే మిగిలిపోయింది. రేపు జరుపుకునే ప్రభ మరియు శివరాత్రి పర్వదినాలలో ఉభయ రాష్ట్రాల నుండే కాక ఇతర రాష్ట్రల నుండి భక్తులు ఇక్కడికి అధిక సంఖ్యలో పాల్గని ఉమామహేశ్వరులను దర్శించుకొని తరిస్తారు.

ఆలయ చైర్మన్ కందూరి సుధాకర్ రాకతో అభివృద్ధి లోకి దూసుకెళ్లుతున్న క్షేత్రం. భక్తులు సేద తీరేందుకు వసతి గృహాలు,వాహనాల పార్కింగ్ సౌఖర్యాలను ఏర్పాటు చేశారు. నిరంతరం సీసీటీవీ పర్యవేక్షణలో నిఘా ఏర్పాటు చేయడమే కాక భక్తులకు ప్రతి నిత్యం 500 మంది నుండి 600 మంది వరకు నిత్యాన్నదానం చేస్తున్నారు.సుధురా ప్రాంతల నుంచి పాఠశాలల విద్యార్థులను విహార యాత్రకు ఇక్కడికి తీసుకురావడంతో విద్యార్థులు ప్రకృతి సోయగాలకు మైమరచిపోయి ఆట, పాటలతో వారి బాల్యంలో మరచిపోలేని మధురానుభూతిని పొందుతున్నారు.

నల్లమల అటవీ ప్రాంతంలో ఉన్న ప్రముఖ పుణ్య క్షేత్రం. స్వయం భూలింగం, సుమారు 500 అడుగుల ఎత్తులో కొండదరికి ఒక మహాశిల ముందుకు వచ్చి దానికి క్రింద మహేశ్వరుడి ఆలయాన్ని తీర్చిదిద్దినది. సహజ సిద్ధమైన ప్రకృతి ఒడిలో నుండి వచ్చిన స్వచ్ఛమైన పవిత్ర క్షేత్రాలలో ఒకటి. శివుడు ఉమామహేశ్వరునిగా, పార్వతీదేవి ఉమాదేవిగా కొలువు దీరిన ప్రాంతంగా ఈ క్షేత్రం కొన్ని వందల సంవత్సరాలుగా ప్రఖ్యాతిగాంచినది.

సన్‌డే స్పెషల్

దాతల సహకారంతో వసతి గృహాల నిర్మాణం చేశాం



నాపై నమ్మకంతో ఎమ్మెల్యే గువ్వల బాలరాజు నన్ను ఈ మహిమాన్వితమైన క్షేత్రానికి చైర్మన్‌గా ఎంపిక చేశారు. ఎమ్మెల్యే సహకారంతో టూరిజం శాఖ నుండి 9 కోట్ల రూపా యలు మంజూరి చేశారు. అ నిధులతో డార్మేటరీ నిర్మాణం, భోగ మహేశ్వరం నుంచి 550 మెట్లు పునరు ద్ధరణ ,గుట్టపైకి 300 మెట్లు సౌఖర్యవంతంగా రైలింగ్‌తో పునరుద్దరించారు. ధాతల సహకారంతో 3 వసతి గృహాల నిర్మాణం చేశారు. 12 నెలల కాలంలో ధాతల సహకారంతో 1 కోటి 40 లక్షల నిధులు సమకూర్చి నేటి వరకు 70 లక్షల రూపాయలతో నిత్యాన్నదానం ఏర్పాటు చేశారు.

కందూరి సుధాకర్, ఆలయ చైర్మన్



కోట గోడలు ప్రారంభం

నవ తెలంగాణ -మహబూబ్ నగర్

పోలీస్ జిల్లాలో జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్లో కొత్తగా నిర్మించిన కోట గోడను రాష్ట్ర ఎక్సైజ్ క్రీడలు సాంస్కృతిక సమాచార శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ ప్రారంభించారు. శనివారం జరిగిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ పోలీస్ కవాతు మైదానం నందు కొత్తగా నిర్మించిన కోట గోడ ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. 50, 60 ఎల్లా క్రితం ఏర్పడిన పోలీస్ హెడ్కుక్కర్టర్ కి ఇప్పటి వరకు కోట గోడ నిర్మించకపోవడం దురదృష్టకరమని వారు అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈ కార్యక్రమాన్ని చేపట్టి పూర్తి చేయడం జరిగిందన్నారు. పి, వెంకటేశ్వర్లు గారి అద్వర్యంలో ఏర్పాటు చేయుట చాల సంతోషంగా వుంది, ప్రస్తుతం మన జిల్లానందు క్రైమ్ చాల తగ్గినది, పోలీస్ డిపార్ట్మెంట్ అనేది పక్షపాతం లేకుండా సేవలు చేయడం సంతోషంగా ఉందని తెలిపారు. , హెూంగార్డ్ నుండి ఎస్ పి వరకు ఏల్ల్ రాత్రనక పగలనక, పండగ పబ్బాలు చేసుకోకుండా ప్రజలకి సేవ చేస్తారు కాబట్టి ప్రభుత్వం నుండి రావలసిన అన్ని బెనిఫిట్స్ సక్రమంగా అందేటట్లు చూస్తాము. ఇట్టి కార్యక్రమం నందు ఎస్.పి. శ్రీ ఆర్.వెంకటేశ్వర్లు గారు, డీఎస్పీలు మహేష్, వెంకటరమణ రెడ్డి మరియు టీ.శ్రీనివాసులు , ఇన్స్పెక్టర్లు మరియు రిజర్వు ఇన్స్పెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి అందరు సహకరించాలి : కలెక్టర్



నవతెలంగాణ- బాలానగర్.

బాలానగర్ మండల పరిధిలోని పెద్దాయిపల్లి గ్రామాన్ని మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ వెంకట్రావు శనివారం హైదరాబాద్ వెళుతూ సాయంత్రం ఆకస్మికంగా పాఠశాల పంచాయతీ భవనం అంగన్వాడీ కేంద్రం సీసీ రోడ్లు అండర్ డ్రైనేజీ పనులను పరిశీలించారు. ప్రాథమిక పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థులచే గణిత లెక్కలు చేయించినారు. అలాగే గ్రామ సమీపంలో గల మురికి నీరు బావిలో చేరటంతో దుర్గంధం వాసన విడుదలడంతో తాత్కాలికంగా నీటిని తొలగించాలని అధికారులను ఆదేశించారుమురికి నీరు బావిలో బయటకు వెళ్ళే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచనలు చేశారు. గ్రామ పంచాయతీ పరిధిలో స్కూల్, అంగన్వాడీ సెంటర్, సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్, సోలార్ లైట్స్, నీటి సౌకర్యం సదుపాయాలు అన్ని భాగ ఉన్నాయని ఈ సందర్భంగా సర్పంచ్ శంకర్ అభినందించారు. అలాగే గ్రామాభివృద్ధికి పారిశ్రమల ప్రతినిధులు సహకారం అందజేయాలని ఆదేశించారు. గ్రామాభివృద్ధికి గ్రామ మ్యులు, ప్రజలు అందరు సహకరించి ఇంక ఉన్నతంగా తీర్చిధిద్దలని కోరినారు. తాసిల్దార్ శ్రీనివాస్ ఎంపీడీవో కృష్ణారావు డిప్యూటీ గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

'క్రీడల్లో గెలుపు ఓటములు సహజం'

నవతెలంగాణ- మహబూబ్ నగర్

క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జి. మధుసూధన్ రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ అసెంబ్లీ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జె. చంద్రశేఖర్ ఆధ్వర్యంలో మహబూబ్ నగర్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ గ్రౌండ్ లో కికెట్ టౌర్నమెంట్ నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొని టౌర్నమెంట్ వీక్షించి అనంతరం విజేతలకు బహుమతులను అందజేశారు. మహబూబ్ నగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జి. మధుసూధన్ రెడ్డి మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు ఓటములు సహజమన్నారు.వాటిని సమానంగా స్వీకరించాలని కోరారు. యువత లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి టోర్నమెంట్ ఎంతో ద్రోహదపడతాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా టోర్నీ నిర్వాహకులను జియంఆర్ అభినందించారు. కార్యక్రమంలో మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు. వసంత రాఘవేంద్ర రాజు టౌన్ కాంగ్రెస్ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్ జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ , మండల అధ్యక్షులు నర్సింహారెడ్డి, వెంకటయ్య , ఫయాజ్ తదితరులు పాల్గొని పలువురికి బహుమతులను అందజేశారు.

ఆర్థిక సాయం అందజేత

నవతెలంగాణ-గండీడ్

మండల పరిధిలోని వెన్నచెడ్ గ్రామానికి చెందిన లచ్చమొల్లా గౌరమ్మ అనారోగ్యంతో శనివారం మరణించారు. విషయం తెలుసుకున్న ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి చైర్మన్ బుయ్యని మనోహర్ రెడ్డి బిఎంఆర్ ఫౌండేషన్ తరపున వారి కుటుంబ సభ్యులకు 5వేయి ఆర్థిక సాయం అందించారు. గోవిందపల్లి గ్రామానికి చెందిన పాత్లావత్ రాజు అనారోగ్యంతో రినోవా హాస్పిటల్ హైదరాబాదులో చికిత్స పొందుతున్నాడు.తక్షణ సాయంగా వారి కుటుంబ సభ్యులకు పదివేల ఆర్థిక సాయం అందించారు.ఈ కార్యక్రమంలో బిఎంఆర్ సభ్యులు,సర్పంచ్ పుల్లారెడ్డి, ఉప సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

'హైకోర్టు తీర్పును రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలి'



నవతెలంగాణ- మహబూబ్ నగర్

ఎస్సై, కానిస్టేబుల్, అభ్యర్థులకు హైకోర్టు ఇచ్చిన తీర్పుని బేకరత్ చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం. అమలు చెయ్యాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ డిమాండ్ చేశారు. శనివారం జిల్లా కేంద్రంలోని వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం లో ఏఓ శంకర్ వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు జిల్లా కార్యదర్శులు రాజు.ప్రశాంత్.సీతారాం మాట్లాడుతూ. ఎస్సై కానిస్టేబుల్ అభ్యర్థులు ఎన్నడు లేని విధంగా పరుగు పందెంలు నిర్వహించి తీవ్ర ఇబ్బందులకి గురిచేస్తున్నారు. కాకుండా పరీక్షల సమయంలో ఏడు తప్పుడు ప్రశ్నలను ఇచ్చింది దీనిపై తెలంగాణ హైకోర్టు విద్యార్థులకు ఏడు మార్కులు కలపాలని చెప్పినప్పటికీ కూడా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిమ్మక నిరత్తినట్లు వ్యవహరిస్తుంది. తక్షణమే దీనిపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి అర్హత సాధించిన అభ్యర్థులకు మెయిన్స్ రాసే అవకాశం కల్పించాలి. ఫిలిమ్స్ ప్రాథమిక మల్టిపుల్ ఛాయిస్ పరీక్షలు తప్పుగా వచ్చిన ఏడు ప్రశ్నలకు న్యాయస్థానం ఆదేశంసారంగా మార్కులు కల్పించాలని వామపక్ష విద్యార్థి సంఘాలుగా డిమాండ్ చేస్తున్నాం. లేనియెడల త్వరలో... ప్రగతి భవనన్ ముట్టడించినట్లు తెలిపారు. కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు..

'శాస్త్రీయ పద్ధతిలో విద్యా బోధన చేయాలి

నవతెలంగాణ -మిడ్జిల్

విద్యార్థులకు శాస్త్రీయ పద్ధతిలో బోధన అభ్యసన సామాగ్రిని ఉపయోగించి విద్యార్థులకు ఉపాధ్యాయులు పాఠాలు నేర్పించాలని టిఎల్ఎం నోడల్ ఆఫీసర్ రవికుమార్ ఉపాధ్యాయులకు సూచించారు. శనివారం మండలంలోని బోయిన్పల్లి మున్ననూరు పాఠశాలలను టిఎల్ఎమ్ కార్యక్రమంలో భాగంగా సందర్శించి విద్యాబోధనపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో సామాగ్రిని ఉపయోగించి విద్యార్థులకు చదువు చెప్పాలని తెలిపారు. ప్రభుత్వము ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి పేద విద్యార్థుల చదువుకు ఎంతో ప్రాధాన్యతిస్తుందని తెలిపారు ఉపాధ్యాయులు కూడా, నూతన పద్ధతులు పాటించి చదువు నేర్పిరాలని కోరారు ఈ కార్యక్రమంలో హెచ్ఎం యలిష బేతురాణి , ఉపాధ్యాయురాలు జానకమ్మ ఎం ఆర్ సి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

కన్నుల పండుగగా లక్ష్మీ చెన్నకేశవ స్వామి రథోత్సవం

నవ తెలంగాణ- మిడ్జిల్



మండలంలోని వెలుగొంగుల లక్ష్మి చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా శనివారం తెల్లవారుజామున కన్నుల పండుగగా అంగరంగ వైభవంగా భక్తిశ్రద్ధలతోటి రథోత్సవంలో ప్రజలు భక్తులు పాల్గొని వ్రతాన్ని నిర్వహించారు. దేవాలయ కమిటీ చైర్మన్ రఘుపతి రెడ్డి మరియు కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఘనంగా రథోత్సవంతో పాటు సాయ ంత్రం బండ్లు నిర్వహించారు. ఆలయ చుట్టూ ఎడ్లబండ్లతో ట్రాక్టర్లతో దేవాలయ చుట్టూ ప్రదర్శనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కాంతమ్మ బాలస్వామి జడ్పిటిసి శశిరేఖ బాలు, సర్పంచ్ అంజమ్మ, సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస రెడ్డి, మాజీ చైర్మన్ శ్యాంసుందర్ రెడ్డి,. టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాండు యాదవ్, మహేష్, సత్యనారాయణ గౌడ్, ఆలయ కమిటీ మాజీ చైర్మన్ నాగేశ్వర్ గౌడ్ సాయన్న మన్యం తో పాటు కమిటీ మెంబర్లు వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మానసికంగా సామర్థ్యం పెంచేందుకు ఎడ్యుకేషన్ : మంత్రి

నవ తెలంగాణ- మహబూబ్ నగర్



మనిషి శారీరక మానసిక సామర్థ్యం పెంచేందుకు ఫిజికల్ ఎడ్యుకేషన్ చాలా ఉపయోగపడుతుందని రాష్ట్ర ఎక్సైజ్, క్రీడలు, సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి డాక్టర్ వి .శ్రీనివాస్ గౌడ్ అన్నారు. శనివారం ఆయన మహబూబ్ నగర్ జిల్లా పాలమూరు విశ్వవిద్యాలయంలో ఫిజికల్ ఎడ్యుకేషన్ విభగం ఆధ్వర్యంలో 2 రోజులపాటు నిర్వహిస్తున్న "ద ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ ఆన్ రీసెంట్ అడ్వాన్సెస్ ఇన్ ఫిజికల్ ఎడ్యుకేషన్, ఫిట్నెస్ అండ్ స్పోర్ట్స్ సైన్సెస్- 2022" అంతర్జాతీయ సదస్సును జ్యోతి వెలిగించి ప్రారంభి .ంచారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అన్ని విషయాలతో పోలిస్తే ఫిజికల్ ఎడ్యుకేషన్ చాలా ముఖ్యమని, దీనివల్ల మనిషికి మానసిక ఎదుగుదలతో పాటు, శారీరక సామర్థ్యం, క్రమశిక్షణ అలవడతాయన్నారు.పాలమూరు విశ్వవిద్యా లయం లోని ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం అంతర్జాతీయ సదస్సును ఇక్కడ నిర్వహించడం పట్ల ఆయన యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ లక్ష్మీకాంత్ రాథోడ్ ను, సిబ్బందిని అభినందించారు. మనిషి శారీరకంగా మంచి సామర్థ్యం కలిగి ఉంటేనే మెంటల్ గా కూడా బాగుంటాడని ,తద్వారా చదువు పై దృష్టి సారించడానికి అవకాశం ఉంటుందని, అందువల్ల ప్రతి ఒక్కరు చదువుతోపాటు, ఫిజికల్ ఫిట్నెస్ పై కూడా దృష్టి సారించాలన్నారు. తిరిగి పురాతన సాంప్రదా యాలు ,జీవన కార్యక్రమాలను పునరుజ్జీవింప చేయాల్సిన అవసరం ఉందని మంత్రి వెల్లడించారు. అదే విధంగా పాలమూరు విశ్వ విద్యాలయంలో క్రీడల అభివృద్ధితో పాటు, ఫిజికల్ ఎడ్యుకేషన్ ఫిట్నెస్ పై కూడా దృష్టి సారించాలని తెలిపారు. ,అంతకు ముందు పాలమూరు విశ్వవిద్యాలయం ఉపకులపతి ఎల్ బి లక్ష్మీకాంత్ రాథోడ్ మాట్లాడుతూ ఫిజికల్ ఎడ్యుకేషన్ ద్వారా మనిషి దేనినైనా సాధించవచ్చు అని అన్నారు. తాను ఫిజికల్ ఎడ్యుకేషన్ ద్వారానే ఒక విశ్వవిద్యాల యానికి ఉకులపతి కాగలిగానని, అదేవిధంగా దేశంలో ఫిజికల్ ఎడ్యుకేషన్ కు మంచి భవిష్యత్తు ఉందని తెలిపారు. ఈ రెండు రోజుల సదస్సుకు మొదటి రోజు మలేషియా యూనివర్సిటీ ప్రొఫెసర్ లింబ్ బూన్ హుయ్, మాజీ స్పోర్ట్స్ డైరెక్టర్ నీరజ్ జైన్, మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ సిహెచ్ గోపాల్ రెడ్డి, ఆంధ్ర ప్రదేశ్ మాజీ ఫిజికల్ ఎడ్యుకేషన్ టెక్నికల్ అడ్వైజర్ పి చిన్నపరెడ్డి, ఏఐయు ఫార్మర్ మెంబర్ సెక్రటరీ ప్రొఫెసర్ గురుదీప్ సింగ్ , ద్రోణాచార్య అవార్డు గ్రహీత ఎస్ .రమేష్, పాలమూరు విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ గిరిజా మంగతాయారు, కాన్ఫరెన్స్ ఆర్గనైజింగ్ సెక్రటరీ కె .విష్ణువర్ధన్ రెడ్డి, పాలమూరు విశ్వవిద్యాలయం ఓ ఎస్ డి టూ వైస్ ఛాన్సలర్ డాక్టర్ మధుసూదన్ రెడ్డి, తదితరులు హాజరయ్యారు.

'కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా చలో ఢిల్లీ'

నవతెలంగాణ మహబూబ్ నగర్



కేంద్ర ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా చలో ఢిల్లీ నిర్వహించనున్నట్లు సిఐటియు వ్యవసాయ కార్మిక సంఘం రైతు సంఘాల నాయకులు తెలిపారు. శనివారం సిఐటియు జిల్లా కార్యాలయంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు .రైతు సంఘం రాష్ట్ర నాయకులు ఏ రాములు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ. అనుసరిస్తున్న కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ.దశలవారీగా కార్యక్రమాలు నిర్వహించి మూడు సంఘాల ఆధ్వర్యంలో ఏప్రిల్ 5న చలో ఢిల్లీకి పిలుపునిచ్చారని తెలిపారు. ఇందులో భాగంగా రేపు ఆదివారం హైదరాబాదులోని ఇందిరా పార్క్ దగ్గర రాష్ట్ర సదస్సు నిర్వహించనున్నట్లు తెలిపారు.కేంద్ర ప్రభుత్వం వాపస్ తీసుకున్న రైతు చట్టాలను మళ్లీ పునరుద్ధరించే ఆలోచనలో ఉందని దాన్ని వెంటనే మానుకోవాలని అన్నారు విద్యుత్ సంస్కరణల ద్వారా రైతులకు మీటర్లకు మోటర్లు పెట్టే విధంగా అన్ని రాష్ట్రాలకు ఉకొం జారీ చేస్తున్నారని మండిపడ్డారు సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడ్ వల్ల సాధారణ కార్మిక వర్గానికి ఈ కోడ్లు తీవ్ర నష్టం చేస్తున్నాయని వాపోయారు.ప్రభుత్వ రంగ సంస్థలన్నిటిని ప్రైవేటీకరించడానికి ఇప్పటికే విశాఖ ఉక్కు ఎల్ఐసి రైల్వే బొగ్గు గనులు చమురు సంస్థలను తదితర వాటిని అమ్మకానికి పెట్టిందన్నారు ఇది జాతి వ్యతిరేక చర్య అని ఆయన విమర్శించారు. అనంతరం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడియాల మోహన్ మాట్లాడుతూ పేదలకు వరం లాగ వచ్చినటువంటి జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని బిజెపి ప్రభుత్వం నిర్వీర్యం చేసేయడానికి బడ్జెట్ను సగానికి తగ్గించిందన్నారు దశల వారి పోరాటాల్లో ఫీల్డ్ వ్యవసాయ కార్మికులు అసంఘటిత రంగంలోని వాళ్లు రకాల కార్మికులందరూ భాగస్వామ్యం కావాలని వారు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిఐటియు సీనియర్ నాయకులు కిల్లె గోపాల్ ,ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు భాను ప్రసాద్ యాదవ,కేవీపీఎస్ జిల్లా నాయకులు బత్తిని రాము,ఈశ్వర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు

వార్తా రచనలో రాజీ పడోద్దు

- సమస్యలను వెలిగి తీసే నవ తెలంగాణ లాంటి పత్రికలు అవసరం
- నాగర్ కర్నూల్ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్ ఠాగూర్

నవతెలంగాణ -మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి



జర్నలిస్టులు వార్త ప్రచురణలో రాజీ పడరాదని సమస్యలను వెలికి తీసి వాటి పరిష్కారం కోసం ఉత్తమ కథా రచనలు చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్ ఠాగూర్ ఉద్ఘాటించారు. శనివారం ఆయన సొంత కంపెనీలో నవతెలంగాణ 2023 క్యాలెండర్ ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..... తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత సమస్యలను వెలికి తీసి ప్రభుత్వ దృష్టికి తీసుకురావడంలో జర్నలిస్టులు ప్రముఖ పాత్ర పోషిస్తున్నారని ఆయన కొనియాడారు. రాష్ట్ర ఏర్పాటు కోసం ఏ విధంగా కృషి చేశారో బంగారు తెలంగాణ సాధన దిశగా చేస్తున్న కృషికి పత్రికలు సంపూర్ణ మద్దతు ఇస్తున్నాయని ఆయన ఈ సందర్భంగా కొనియాడారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత సంక్షేమ పథకాలు అమలును ప్రజలకు తీసుకురావడంలో పత్రికలు కీలకపాత్ర పోషిస్తున్నాయని ఆయన అన్నారు. దళిత బంధు రైతుబంధు పింఛన్లు కళ్యాణ లక్ష్మి ఉచిత విద్యుత్తు విద్య వంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న చరిత్ర తెలంగాణ ప్రభుత్వాన్ని దేనిని అన్నారు. మునుముందు పత్రికలు ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి బంగారు తెలంగాణకు సహకరించాలని వారి కోరారు. ఆవిష్కరణ సందర్భంగా కల్వకుర్తి టౌన్ రిపోర్టర్ నిరంజన్ కేశవులు నవతెలంగాణ ప్రతినిధి పరిపూర్ణం తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వానికి ప్రతిపక్ష పాత్ర పోషించేది విలేకరులే



నవ తెలంగాణ- మిడ్జిల్

గ్రామీణ ప్రాంతాలలో ఉన్న సమస్యలను వెలికితీయడంలో పత్రికల సేవలు మరువలేనివని ప్రభుత్వానికి ప్రతిపక్ష పాత్ర పోషించేది విలేకరులేనని జడ్పిటిసి శశిరేఖ బాలు అన్నారు. శనివారం మండల కేంద్రంలో అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు బాలయ్య, కార్మిక సంఘం మండల అధ్యక్షులు డానియేలు, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రాజేష్ కుమార్ మాదిగతో కలిసి 2023 నవ తెలంగాణ క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, నవతెలంగాణ పత్రిక నిరంతరం ప్రజలు, కార్మికులు, కర్షకులు, ప్రజా సంఘాల సమస్యల కోసం పత్రికా ద్వారా ప్రజలకు అర్ధమయ్యే రీతిలో వార్తలు రాస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బుచ్చయ్య జంగయ్య లాలు పాల్గొన్నారు.

గురుస్వామికి ఘనంగా సన్మానం

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

జిల్లా కేంద్రానికి చెందిన 80 ఏళ్ల సాంబశివుడు గురుస్వామి 45వ సారి శబరిమలై యాత్రకు వెళుతున్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని సుభాష్ కాంప్లెక్స్ లో పుట్టి సురేష్ చందర్ ఆధ్వర్యంలో సాంబశివుడు గురుస్వామిని ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ వయస్సుతో నిమిత్తం లేకుండా అయ్యప్పస్వామిపై భక్తిభావంతో కఠినమైన నియమాలు పాటిస్తూ అయ్యప్ప దీక్ష చేపట్టి సాంబశివుడు గురుస్వామి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. అదే విధంగా 42వ సారి అయ్యప్పదీక్ష చేపట్టిన ముత్యం గురుస్వామి. విజయ్ కుమార్, సురేష్ చందర్, శ్రీనివాస్. చెన్నయ్య గురుస్వాములను ఘనంగా సన్మానం చేశారు. కార్యక్రమంలో భారత్ వికాస్ పరిషత్ సీనియర్ సభ్యులు అక్కినేని నారాయణరావు, రాంచంద్రయ్య, జగదీష్ చందర్. బాలస్వామి, రమేష్, బాలుచందర్, గీతమ్మ. రాజేశ్వరి. సుభాషిణి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు



ఎంబి సంఘ చైర్మన్ కు ఘన సన్మానం

నవ తెలంగాణ- కొత్తకోట

కొత్తకోట మున్సిపాలిటీ ఎంబీ సియోన్ సంఘం చైర్మన్ మాజీ వార్డు సభ్యులు జనంపల్లి సుభాష్ జన్మదిన వేడుకలు బేడ బుడగ జంగం సంఘం సభ్యులు ఘనంగా నిర్వహించారు. ముందుగా శాలువతో సత్కరించి కట్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తకోట పట్టణ ప్రధాన కార్యదర్శి బి. వికాస్, పట్టణ సంయుక్త కార్యదర్శి బి మహేష్, పట్టణ యూత్ అధ్యక్షులు చింటూ, బేడ బుడగ జంగం టౌన్ అధ్యక్షులు బి. ఎల్లప్ప, ఉపాధ్యక్షుడు డి. గణేష్, కిరణ్, కార్తీక్, సి జాంగిర్ బాబు, కే. భీమన్న, సి శంకర్, కే బీచుపల్లి, పి శంకర్ తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీలోకి సుంకి రెడ్డి రాఘవేందర్ రెడ్డి..?

• జనవరి మూడో వారంలో పార్టీలో చేరే ఛాన్స్..



నవతెలంగాణ- కల్వకుర్తి

ఐక్యత ఫౌండేషన్ పేరుతో గత కొంతకాలంగా కల్వకుర్తి నియోజకవర్గంలోని గ్రామాలలో సామాజిక సేవా కార్యక్రమాలతో విస్తృతంగా పర్యటిస్తున్న ఫౌండేషన్ చైర్మన్ ఎన్నారై సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారనే ప్రచారం జోరుగా సాగుతుంది. గతంలో ఇక్కడ ఎమ్మెల్యేగా గెలుపొందిన వంశీచంద్ రెడ్డి ఏఐసీసీ కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహిస్తూ ఢిల్లీకే పరిమితం కావడంతో నియోజవర్గంలో కొత్త వ్యక్తిని రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో నిలిపాలనే ఆలోచనతోనే సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి చేరికకు కాంగ్రెస్ అధినాయకులు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. జనవరి చివరి వారంలోపు పెద్ద ఎత్తున కార్యకర్తలతో కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు ప్రయత్నం చేస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే సుంకి రెడ్డి వెంట నియోజవర్గానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు తిరుగుతూ ఆయనకు ప్రతినిత్యం టచ్ లో ఉంటున్నారు. ఈ నేపథ్యంలోనే కాంగ్రెస్ పార్టీలో ఆయన చేరడం ఖాయం అనే చర్చ నియోజవర్గంలో కొనసాగుతుంది. పార్టీలో చేరిక అంశంపై ఇప్పటికే మాజీ ఎమ్మెల్యే వంశీ చందు రెడ్డి తో సింగిరెడ్డి రాఘవేందర్ రెడ్డి చర్చలు జరిపినట్లు సమాచారం.

-సుంకిరెడ్డి రాకతో నాయకుడు లేని లోటు తీరేనా...

2018 ఎన్నికల నాటి నుంచి మాజీ ఎమ్మెల్యే వంశీచంద్ రెడ్డి ఢిల్లీకే పరిమితం కావడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలలో సైతం వంశీచంద్ రెడ్డి అంటి ముట్టనట్లుగా వివరించాడన్న విమర్శలు అప్పట్లో వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలో సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరితే నాయకుడు లేని కొరత తీరుతుందని కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు అభిప్రాయపడుతున్నారు. ఈ విషయంలో సుంకిరెడ్డి ఆలస్యం చేయకుండా వెంటనే కాంగ్రెస్ లో చేరాలని పలువురు అభిప్రాయపడుతున్నారు. ముందు ముందు కాంగ్రెస్ పార్టీలో ఎలాంటి పరిణామాలు చోటు చేసుకుంటాయో వేచి చూడాలి.

ప్రతి నెల న్యాయ సమీక్ష నిర్వహించాలి

నవతెలంగాణ- ఆత్మకూర్

ఆత్మకూరు పట్టణంలోని జూనియర్ సివిల్ జడ్జ్ హాలు నందు ఆత్మకూర్ న్యాయస్థాన పబ్లిక్ ప్రాసిక్యూటర్ భక్తి యార్, పోలీస్ మరియు ఎక్సైజ్ అధికారులతో న్యాయ సమీక్ష నిర్వహించారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్స్, మరియు డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ హైదరాబాద్ అధికారుల సూచన ప్రకారం ప్రతినెల మొదటి శనివారం ఉదయం 11 గంటల నుంచి ఒంటిగంట వరకు, న్యాయస్థానం నందు, వివిధ కేసుల కు సంబంధించిన సందేహాలను , నివృత్తి చేయడం,చర్చించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. సమీక్ష సమావేశంలో ఆత్మకూరు సబ్ ఇన్స్పెక్టర్ మహేష్ గౌడ్ , అమర్ చింత సబ్ ఇన్స్పెక్టర్ శివశంకర్, కొత్తకోట సబ్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్ రెడ్డి ,,మంజునాథరెడ్డి, ఎక్సైజ్ ఇన్స్పెక్టర్లు కొత్తకోట సుధాకర్ రెడ్డి, ఆత్మకూరు వెంకటేష్,కోర్టు కానిస్టేబుల్స్ పి .రఘు ,అమరచింత ,అబ్దుల్ ఖాదర్, ఆత్మకూర్, మరియు కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పేద కుటుంబానికి ఆర్థిక సహాయం



నవ తెలంగాణ కొత్తకోట

సమాచార హక్కు రక్షణ చట్టం సొసైటీ సభ్యులు బాధితురాలికి 31వెయ్యి ఆర్థికసాయం చేశారు. గత రెండు నెలల క్రితం ప్రైవేట్ రుణ యాప్ వేదింపులకు బలి అయిన యువకుడు వనపర్తి జిల్లా కొత్తకోట మండలానికి చెందిన దాసరి శేఖర్ ప్రైవేట్ రుణయాప్ లో 2200 అప్పుగా తీసుకుని చెల్లించిన కూడా, వారు అసలుకు అదనపు వడ్డీలు కలిపి 30వేలు చెల్లించాడు.అయిన వదలని వారు తనకు పోన్ కాంటాక్ట్ లో వున్న వారందరికీ సదరు వ్యక్తి గురించి చెడుగా మెసేజ్ లు పెడుతూ.అతని పోటోలను మార్ఫింగ్ చేసి అశ్లీల పోటోలు గా మార్చి తనకు కాంటాక్ట్ లో ఉన్న వారికి పంపుతూ.. వేదించడంతో అవమాన భారంగా భావించిన శేఖర్ ఆత్మహత్య చేసుకున్నాడు. శేఖర్ కి 4 సం, రాలు, 6 సం, రాలు వయస్సు కలిగిన ఆడపిల్లలుఉన్నారు.వారికి సమాచార హక్కు రక్షణ చట్టం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా బృందం వెళ్లి 31వెయ్యి రూపాయలను శేఖర్ భార్యకు పిల్లలకు అందచేశారు .ఈ కార్యక్రమంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా ఇంఛార్జి మోగిలి శేఖర్ ,వనపర్తి జిల్లా అధ్యక్షులు సాయిబాబా ,నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షులు కృష్ణ ప్రసాద్ ,మహబూబ్ నగర్ జిల్లా ఉపాధ్యక్షులు బాలరాజు, వనపర్తి జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి, వనపర్తి జిల్లా ట్రెజర్ బాలముకుందం, రంజిత్, వనపర్తి జిల్లా పొలిటికల్ కన్వీనర్ చందు, కొత్తకోట మండల ప్రెసిడెంట్ దాసరి శివ, ఇంచార్జ్ సర్వేశ్వర చారి, కొత్తకోట మండల వైస్ ప్రెసిడెంట్ సంద సాయికుమార్, వివిధ జిల్లాల ఆర్టీఐ సొసైటీ కార్యకర్తలు భారత్, యాదగిరి పాల్గొన్నారు....మా ఆర్టీఐ సొసైటీ కార్యకర్తలకు , పేద ప్రజల కు ఏ ఆపద వచ్చిన ముందు ఉంటాం అని ,రాష్ట్ర వ్యాప్తంగా ఈ నిరుపేద శేఖర్ కుటుంబానికి సహాయం చేసిన మానవతా వాదులకు పాదాభివందనలు అని సమాచార హక్కు రక్షణ చట్టం సొసైటీ బృందం అన్నారు.

ఉచిత ప్లాస్టిక్ సర్జరీని స్వదినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ- వనపర్తి రూరల్

పరావస్తు క్రియేటివ్ ఫౌండేషన్ సేవా భారతి మరియు లైన్స్ క్లబ్ గ్రీన్లాండ్ సంయుక్త ఆధ్వర్యంలో గ్రహణముర్రి కాళ్లు చేతులు వంకర పోయిన వారికి మరియు కాలిన గాయాలు తో చర్మం తెల్లగా మారిన వారికి ఉచిత మెగా ప్లాస్టిక్ సర్జరీ ద్వారా హైదరాబాద్ నందు చికిత్స చేయబడునని పరావస్తు క్రియేటివ్ ఫౌండేషన్ కోఆర్డినేటర్ గద్దె భాస్కర్ తెలిపారు. చికిత్స కావలసినవారు ఈనెల 8వ తారీఖు నుండి 12వ తేదీ లోపల తమ పేర్లను 9542433427, 7981668150 ఈ నెంబర్ ల ద్వారా నమోదు చేసుకోవాలని వారు తెలిపారు. ఈ ఆపరేషన్లు ప్రముఖ డాక్టర్లచే చేయబడునని డాక్టర్ ఈశ్వర్ చందర్ చారిటబుల్ ట్రస్ట్ సీతారాం బాగ్ ఓల్డ్ మల్లేపల్లి హైదరాబాద్ నందు చేయబడునని తెలిపారు. ఈ అవకాశాన్ని ఎవరైనా సద్వినిగం చేసుకోవాలని తెలిపారు

కేసుల పరిశీలన..

నవతెలంగాణ- ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలో నిర్వహిస్తున్న యువజన దినోత్సవ పురస్కరించుకొని ఆటల పోటీలను నిర్వహణను పరిశీలించడానికి వచ్చిన వనపర్తి డిఎస్పి ఆనంద్ రెడ్డి వచ్చారు. అనంతరం ఆత్మకూరు పోలీస్ స్టేషన్ నందు వివిధ కేసులో నమోదును పరిశీలించారు. ముఖ్యంగా రౌడీ షీటర్ల పై కేసుల నమోదు వారి ప్రవర్తన గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ మహేష్ గౌడ్, సిఐ కె.ఎస్.రత్నం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు క్రీడా పోటీలు



నవతెలంగాణ- ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలోని జాతర మైదానం నందు యువజన దినోత్సవం పురస్కరించుకొని ఆత్మకూర్ పోలీస్ శాఖ మరియు వివేకానంద సేవ సమితి ఆధ్వర్యంలో క్రికెట్ మరియు 2కె రన్ పోటీలు నిర్వహించారు. .క్రీడలను మాజీ ఎంపీపీ మొగిలి శ్రీధర్ గౌడ్ ఆత్మకూరు సిఐ కెఎస్ రత్నం, సబ్ ఇన్స్పెక్టర్ మహేష్ గౌడ్ ప్రారంభించారు. ఇట్టి కార్యక్రమంలో ఎస్.వి.రామన్ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు పరమేశ్వర్, ఎస్వీఎస్ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు అంబేద్కర్ ,క్రీడాకారులు పాల్గొన్నారు కేయించిన కు సహకరించాలని ఆమె అన్నారు. అనంతరం అంగన్వాడి టీచర్లు, ఆర్పీలు, తమ అభిప్రాయాలను తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జిఎస్ గోపి, మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ కాజా, కౌన్సిల్ సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, వీరితో పాటు అంగన్వాడి టీచర్లు ,ఆర్పీలు పాల్గొన్నారు.

తపస్ క్యాలెండర్ ఆవిష్కరణ



ఆత్మకూర్- అమరచింత

మండలాల తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం 2023 క్యాలెండర్లు ఆత్మకూరు పట్టణంలోని ఎంపీడీవో ఆఫీస్ దగ్గర విశ్రాంత ఉపాధ్యాయులు లింగన్న ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు బంగారు శ్రీనివాసులు ,ఉపాధ్యక్షులు కోటేశ్వర్, జెడ్పిటిసి శివ రంజని, మాజీ ఎంపీపీ శ్రీధర్ గౌడ్, మున్సిపల్ చైర్పర్సన్ గాయత్రి రవికుమార్, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, మండల విద్యాధికారి భాస్కర్ సింగ్ ,తపస్ జిల్లా అధ్యక్షులు అమరేందర్ రెడ్డి, వివిధ మండలల అధ్యక్ష, కార్యదర్శులు ఉమా శంకర్, నారాయణ, కోట్ల కృష్ణయ్య, ఒగ్గు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బాధితునికి ఇన్సూరెన్స్ చెక్కు అందజేత

నవ తెలంగాణ- కొత్తకోట

కొత్తకోట మండలంలోని సంకిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కేశపాగ రాజు సంవత్సరం కిందట ప్రమాదవశాత్తు మరణించాడు.అతనికి మాదంశెట్టి పాండురంగం స్టోన్ క్రషర్ యాజమాన్యం వారు బజాజ్ అలియంజ్ ఇన్సూరెన్స్ కంపెనీ వారితో గ్రూపు ఇన్సూరెన్స్ చేయించినందున రాజుకు నామిని అయిన తల్లి మణెమ్మ కు శనివారం ఉదయం 10 లక్షల చెక్కును డీసీసీబీ డైరెక్టర్,కొత్తకోట పిఏసీఎస్ చైర్మన్ కొట్టం వంశీధర్ రెడ్డి, క్రషర్ యజమాని పాండురంగయ్య చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో భానుప్రకాష్ శెట్టి, పిఏసీఎస్ వైస్ చైర్మన్ చీర్ల శ్రీనివాసులు,భానుప్రకాష్ రెడ్డి,సంధ్య శ్రీను,బజాజ్ ఇన్సూరెన్స్ ఆర్.ఎచ్.వై చంద్రశేఖర్,ఆర్.ఎమ్.మహమ్మద్ షరపథ్ ఖాన్, ఎగ్జిక్యూటివ్ ఎస్.కె.జాకీరు, బిటిఎస్ఎం అశోక్ మాసాని,క్లెయిమ్ డిపార్టుమెంట్ అబ్దుల్ పర్వేజ్ ఇన్సూరెన్స్ ఏజెంట్ సంతోష్ సంకిరెడ్డిపల్లి ఎంపీటీసీ రంగారెడ్డి,ఆనందురెడ్డి తదితరులు పాల్గొన్నారు.



‘ విద్యార్థుల ప్రతిభా వెలికి తీయాలి ’



నవతెలంగాణ వనపర్తి రూరల్

విద్యార్థులలో దాగివున్న ప్రతిభ పాటవాలను వెలికి తీయాలని వనపర్తి జిల్లా విద్యాధికారి రవీందర్ మండల విద్యాధికారి కే శ్రీనివాస్ గౌడ్ అన్నారు. వనపర్తి జిల్లా కేంద్రంలో జిల్లా స్థాయిలో సాంఘిక శాస్త్రం ప్రతిభ పరీక్షను జిల్లాలోని ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలల విద్యార్థిని విద్యార్థులకు ప్రతిభ పరీక్షల నిర్వహించారు ఈ కార్యక్రమానికి జిల్లా సాంఘిక శాస్త్ర ఫోరం అధ్యక్షులు ఏ భగవంతు అధ్యక్షతన నిర్వహించారు. విద్యార్థులను ఉన్నతమైన వ్యక్తులుగా తీర్చి దిద్దడానికి ఈ పోటీ పరీక్ష దోహదం చేస్తుంద న్నారు. సామాజిక శాస్త్రాల ద్వారానే సమాజ అభివృద్ధి జరుగుతుందని డాక్టర్లు ఇంజనీర్లు శాస్త్రవేత్తలు రాజకీయవేత్తలు రాజకీయ నాయకులు మొదలకు రంగాలలో నిస్నాతులు కావడంలో సాంఘిక శాస్త్రం ఎంతో దొహదపడుతుందన్నారు వృత్తిలో గాని జీవన విధానంలో గాని నైతిక విలువలను పెంపొందించడంలో రాజ్యాంగబద్ధమైన జీవన విధానాన్ని కొనసాగించడంలో మనవత్వాన్ని పంచడం సాంఘిక శాస్త్రం ద్వారానే సాధ్యమవుతుందని వారన్నారు. సోషల్ ఫోరం నిర్వహించే కార్యక్రమాలను ఆదర్శంగా తీసుకొని ఇతర సబ్జెక్టు ఉపాధ్యాయులు ఇలాంటి టాలెంట్ టెస్టులు నిర్వహించాలని సూచించారు వారన్నారు విద్యార్థులు దాగివున్న సృజనాత్మకతను వెలికి తీసి విద్యార్థుల్లో పోటీ తత్వాన్ని పెంపొందించి జయపజయాలను స్వీకరించి మనస్తత్వం ఇలాంటి పోటీ పరీక్షల ద్వారా విద్యార్థులకు ఉపమోగపడుతోందన్నారు.అనంతరం విజేతలకు అవార్డులను ప్రధానం చేశారు. మొదటి విజేత విజేత జడ్పీహెచ్ఎస్ మస్తీపూర్ కు చెందిన ఏ చందు ద్వితీయ బహుమతి అప్పరాల జడ్పిహెచ్ఎస్ డి హైమావతి కన్సోలేషన్ ప్రైస్ కేజీబీవీకి చెందిన చాందిని ఆంగ్ల మధ్యమంలో ప్రథమ బహుమతి మోడల్ స్కూల్ పెబ్బేర్ జెసిక సాయి ద్వితీయ బహుమతి మోడల్ స్కూల్ పెబ్బేరు కే నికిత కే నవీన్ మోడల్ స్కూల్ ఖిల్లా ఘన్పూర్ తృతీయ బహుమతి మదనపూర్ జడ్పీహెచ్ఎస్ భాను ప్రసాద్ అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ వెంకటేశ్వర్లు జిల్లా సాంఘిక శాస్త్రం ఫోరం నాయకులు శ్రీనివాసరావు పద్మావతమ్మ కురుమన్న యాదవ్ శ్రీనివాస్ గౌడ్ శ్రీరామ్ గోపాలకృష్ణ, దేవన్న కురుమూర్తి నరేందర్, మదన్మోహన్, రాజు, మల్లేష్ ,అక్బర్, మునీంద్రమ్మ శివశంకర్ తదితరులు పాల్గొన్నారు

శివయ్య మరణం పార్టీకి తీరని లోటు

• సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్



నవతెలంగాణ- పాన్గల్

పానగల్ మండలం రే ముద్దుల గ్రామానికి చెందిన సిఐటియు కార్మికుడు పీర్ల శివయ్య ఆకస్మికంగా 52 శనివారం మృతి చెందారు. స్థలానికి సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్ సందర్శించారు. మృతి చెందిన పీర్ల శివయ్య కు పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి జబ్బార్ మాట్లాడుతూ పీర్ల శివయ్య హమాలీ కార్మికుడిగా పనిచేస్తూ తమ జీవనాన్ని గడిపేవారని వారన్నారు. శివయ్య అనారోగ్యంతో బాధపడుతూ చిన్న వయసులో మృత్యువాత పడ్డారని వారు గుర్తు చేశారు. సిఐటీయూ నాయకుడిగా పనిచేస్తూ కార్మికులు చేస్తున్న ప్రతి పోరాటంలో పాల్గొని నాయకత్వాన్ని ఊహించారన్నారు.శివయ్య మరణం పార్టీకి తీరని లోటు అన్నారు.శివయ్య అంతమయాత్రలో వందలాది మంది కార్యకర్తలు పాల్గొన్నారు. గ్రామాల్లో పార్టీ సభ్యులు కార్మికులు దాన సంస్కరణకు 25 వేల రూపాయలు విరాలు సేకరించి శివయ్య కుటుంబానికి ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్ట ఆంజనేయులు, కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు భగత్. నాయకులు వెంకటయ్య కే వెంకటయ్య నిరంజన్ వెంకటయ్య భాస్కర్ గౌడ్ మల్లేష్ రాజు వెంకటయ్య నారాయణ పాల్గొన్నారు.

12న రాచాల దీక్ష



నవ తెలంగాణ -కొత్తకోట

కానాయపల్లి శంకర సముద్రం నిర్వాసితుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం దేవరకద్ర నియోజకవర్గం కొత్తకోటలో ఈనెల 12 న బీసీ పొలిటికల్ జేఏసీ తెలంగాణ రాష్ట్ర చైర్మన్ రాచాల యుగంధర్ గౌడ్ ఆమరణ నిరాహార దీక్ష చేపట్టనున్నట్లు బిసి పొలిటికల్ జేఏసీ ఉమ్మడి జిల్లా కన్వీనర్ కావలి మధులత తెలిపారు.శనివారం కొత్తకోట పట్టణ కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ కానాయపల్లి శంకర సముద్రం నిర్వాసితుల డిమాండ్ల పట్ల ప్రభుత్వం వివక్ష చూపిస్తుందని, ఎమ్మెల్యే అసమర్థత కారణంగా సమస్యలు పరిష్కారం కాకపోవడంతో నిర్వాసితులతో పాటు కుడి కాలువ ఆయకట్టు రైతులు కూడా తీవ్ర చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు.గత ఆగస్టు 4న చేపట్టాల్సిన ఆమరణ నిరాహారదీక్ష భారీ వర్షాల కారణంగా వాయిదా వేశామని, కానీ దీక్ష ప్రకటించిన సందర్భంగా హడావుడిగా సమావేశం ఏర్పాటు చేసి 15 రోజుల్లోగా నిర్వాసితుల సమస్యలు పరిష్కరిస్తామని కలెక్టర్, ఎమ్మెల్యే హామీ ఇచ్చారని,6 నెలలు కావస్తున్నా నేటి వరకు హామీ అమలు కాలేదన్నారు.2018 మే 7న కానాయపల్లి టు కలెక్టరేట్ పాదయాత్ర చేపట్టినప్పటి 15 రోజుల్లోగా పరిష్కరిస్తామని చెప్పటం ఎమ్మెల్యే, మంత్రి, ఉన్నతాధికారులకు పరిపాటిగా మారిందని ఎద్దేవాచేశారు.నిర్వాసితులు రైతుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా చేపట్టిన రాచాల దీక్షకు పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరూ మద్దతు తెలిపి విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిసి పొలిటికల్ జేఏసీ కొత్తకోట మండల కన్వీనర్ అంజన్న యాదవ్, మదనాపూర్ మండల కన్వీనర్ మహేందర్ నాయుడు, అడ్డాకుల మండల కన్వీనర్ శేఖర్ గౌడ్, నర్సింహా నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఈడీ లైట్లకు రూ. లక్ష కేటాయింపు



నవ తెలంగాణ- కొత్తకోట

వనపర్తి జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషా నిధుల నుండి లక్ష రూపాయలు కేటాయింపజేసి గ్రామ అభివృద్ధికి బాటలు వేస్తున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి సహకారం మరువలేనిదని శంకరమ్మ పేట సర్పంచ్ పద్మమ్మ అన్నారు. శనివారం మదనాపురం మండలంలోని శంకరమ్మ పేట గ్రామస్తులు సర్పంచ్ పద్మమ్మ, ఉపసర్పంచ్ దబ్బ కృష్ణయ్య, ఎల్ఈడీ లైట్లను ఏర్పాటు చేయడానికి కలెక్టర్ మంజూరు చేసిన లక్ష రూపాయల ప్రొసీడింగ్ ను జడ్పిటిసి కృష్ణయ్య యాదవ్ మండల ప్రజాప్రతినిధులు,నాయకులతో కలిసి గ్రామస్తులకు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడారు.మండలంలోని గ్రామాల అభివృద్ధి అంశాలపై స్థానిక ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డికి జడ్పిటిసి కృష్ణయ్య యాదవ్ ఎప్పటికప్పుడు చర్చిస్తూ గ్రామస్తుల కళలను సాకరం చేస్తున్నారని వెల్లడించారు.గ్రామానికి నిధులను కేటాయించి అభివృద్ధిలో ముందుకు నడుపుతున్న ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డికి, కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషాకి, జడ్పిటిసి కృష్ణయ్య యాదవ్ కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ శ్రావణ్ కుమార్ రెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు చాంద్ పాషా, సర్పంచులు రామ్ నారాయణ, కురుమూర్తి, బిఆర్ఎస్ మండల నాయకులు ప్రవీణ్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు రాజ్ కుమార్, ఎస్సి సెల్ మండల అధ్యక్షులు మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ అంతరాయం

నవ తెలంగాణ మరికల్

మండల కేంద్రంలో11 గంటల పాటు విద్యుత్ నిలిపివేత మన మరికల్ మండలంలో ఆదివారం ఉదయం 11:30 గంటల 30 నిమిషాల నుంచి 2 గంటల వరకు దాదాపు మూడు గంటల సమయం వరకు మరికల్ మండల కేంద్రంలో 132 కెవి విద్యుత్తు సబ్ స్టేషన్లో అంతరాయం ఉంటుందని 3 గంటలపాటు మెయింటెనెన్స్ సెట్ డౌ విద్యుత్ అధికారులు తీసుకుంటున్నందున పై మండల గ్రామాలలో విద్యుత్తు అంతరాయం మూడు గంటల పైగా సమయం అంతరాయం ఏర్పడుతుందని ఆయా గ్రామాల్లో ప్రజలు వ్యాపారస్తులు రైతులు ప్రజాప్రతినిధులు విద్యుత్ అధికారులకు సహకరించాలని విద్యుత్ ఏ ఈ రవికాంత్ పత్రిక ప్రకటనలో తెలిపారు.

కంటి వెలుగు పై కౌన్సిల్ సమావేశం

నవతెలంగాణ- అమరచింత

కంటి వెలుగు కార్యక్రమం పై పురపాలక సంగం కార్యాలయంలో కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో చైర్పర్సన్ మంగమ్మ నాగభూషణం గౌడ్ అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని నూతన సంవత్సర కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం పై పలు సూచనల అవగాహన కల్పించారు. అంగన్వాడి టీచర్లు, ఆర్పీలు, మున్సిపాలిటీలోని 10 వార్డులలో కంటి వెలుగు కార్యక్రమాలపై ప్రతి వాడలో క్యాంపు నిర్వహించవలెను అన్నారు. త్వరలో సమయం స్థలాన్ని కేటాయించబడునని ఆమె తెలిపారు. ఇట్టి కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి అన్నారు. అంగన్వాడీ టీచర్లు ఆర్పీలు ప్రతి ఒక్క ఇంటికి వెళ్లి కంటి వెలుగు కార్యక్రమం పై అవగాహన కల్పించి వారిని కేంద్రాలకు పంపించి పరీక్షలు చేశారు.

వేరుశెనగను రైతులు మార్కెట్లోనే విక్రయించాలి



నవ తెలంగాణ- కొత్తకోట

మదనాపురం వ్యవసాయ మార్కెట్లోకి రైతులు వేరుశనగను తరలించి విక్రయించాలని మార్కెట్ చైర్మన్ శ్రావణ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం మార్కెట్ యార్డుకు రైతులు వేరుశనగ విక్రయించడానికి రావడంతో చైర్మన్ శ్రవణ్ కుమార్ రెడ్డి వేరుశనగను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సీజన్లో వేరుశనగకు మంచి గిట్టుబాటు ధర ఉందని తెలిపారు. రైతులు దళారులను ఆశ్రయించకుండా వేరుశనగలు మార్కెట్లో విక్రయించాలని సూచించారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ యాదగిరి, మదనాపురం సర్పంచ్ రామనారాయణ శెట్టి, వెంకటన్న గౌడ్, సంజీవరెడ్డి, పెంటన్న యాదవ్, శ్రీకాంత్ శెట్టి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎల్ఐసి కృష్ణయ్య గౌడ్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఆంగ్ల భాషనైపుణ్యాలు పెంచుకోవడం విద్యార్థికి అవసరం

కొత్తకోట : ఆంగ్ల భాషనైపుణ్యాలను పెంచుకోవడం ప్రతి విద్యార్థికి ఎంతో అవసరమని మండల విద్యాధికారి కృష్ణయ్య అన్నారు. శనివారం కొత్తకోటలోని మండల వనరుల కేంద్రంలో స్టోరీ టెల్లింగ్ స్పెల్ విజార్డ్ పోటీలు ఆంగ్ల భాషా ఉపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యాతితులుగా హాజరై మాట్లాడారు. మండల స్థాయి పోటీల్లో బాలికల గురుకుల పాఠశాల కళశాల విద్యార్థి షాలిని మొదటి బహుమతి సాధించగా మిరాసిపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థి క్రీస్తుమని రెండో బహుమతి సాధించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్ కుమార్, మంజులత, ఆంగ్ల ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, శ్రీశైలం, మాధవి, జ్యోతి,విష్ణువర్ధన్, అనిజా తదితరులు పాల్గొన్నారు.



యువత స్వయం శక్తితో ఎదగడం అభినందనీయం

కొల్లాపూర్ : కొల్లాపూర్ పట్టణ కేంద్రంలోని కాలేజ్ మెయిన్ రోడ్ లో నూతనంగా ఏర్పాటు చేసిన మిస్టర్ చాయ్ కేఫ్ ను యజమాని ముడవత్ నిరంజన్ ఆహ్వానం మేరకు శనివారం రాష్ట్ర ప్రైవేటు కళాశాలల సంఘ ఉపాధ్యక్షులు శ్రీ గాయత్రి ఎడ్యుకేషన్స్ చైర్మన్ సూరగౌని శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై రిబ్బన్ కట్ చేసి మిస్టర్ చాయ్ కేఫ్ ను ప్రారంభించారు. వ్యాపార రంగాల్లో దినదినాభివృద్ధి చెందుతూ విజయవంతం అవ్వా లని ఆకాంక్షిస్తూ మిస్టర్ చాయ్ కేఫ్ యజమాని ముడవత్ నిరంజన్ కి నిర్వాహకులు రమేష్, శంకర్, రవి లకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

గొర్రెలలో పారుడు రోగంపై పరేషాన్ వద్దు

నవతెలంగాణ - తిమ్మాజిపేట

ఇటీవల గొర్రెలకు సోకిన పారుడు రోగంపై తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వ్యాధి సోకిన విషయమై గొర్రెల కాపరులు ఆందోళన చెందవద్దని మండల పశు వైద్యాధికారి డాక్టర్ శ్రావణి అన్నారు. మండల పరిధిలోని గొరిట గ్రామంలో శనివారం గొర్ల కాపరులతో పారుడు రోగం గురించి అవగాహన కల్పించారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ గొర్రెలలో సోకిన ఫార్సర్ రోగానికి అవసరమైన పశువైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని ఆమె భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 1000 గొర్రెలకు పారుడు రోగం టీకాలు వేయడం జరిగిందన్నారు. ఈ వ్యాధి లక్షణాలు వుర్రు శ్వాస సంబంధ ఇబ్బందులు ఉంటాయని తక్షణమే చికిత్స చేయకపోతే చనిపోయే ప్రమాదం ఉందన్నారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ శ్రావణి తిర్పతయ్యా అమీర్ మరియు గొల్ల కాపరులు పాల్గొన్నారు.



ఇంటి పన్నులను తగ్గించాలి : సీపీఐ(ఎం)



నవ తెలంగాణ- కొల్లాపూర్ రూరల్.

మున్సిపల్ కేంద్రాలలో ఇంటి పనులు విపరీతంగా పెంచిన వాటిని వెంటనే తగ్గించాలని సిపిఎం జిల్లా నాయకులు డి ఈశ్వర్ డిమాండ్ చేశారు. శనివారం సిపిఎం ఆధ్వర్యంలో కొల్లాపూర్ మున్సిపల్ కమిషనర్ ఆఫీసులో లోని మేనేజర్ నాగశేషుకి వినతిపత్రం అందజేశారు. . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పుడు ఉన్న పన్ను కన్నా మూడింతల పన్నును పెంచారని దీనితో సామాన్య మధ్యతరగతి ప్రజానీకం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు ఇప్పటికే పర్మిషన్ల రేట్లు పెంచి సామాన్యుడు ఇల్లు కట్టుకునే పరిస్థితిలలో లేడని దానికి తోడు ఇటువంటి ఇంటి పనులు పెంచడం పేద సామాన్య ప్రజానీకానికి పెనుబారంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. పన్నులు వసూలు చేస్తూ పట్టణాలను కూడా సక్రమంగా అభివృద్ధి చేయడం లేదని నిరంతరం మున్సిపాలిటీలలో అవినీతి జరుగుతుందని అన్నారు. ఇంటి పనులు పెంచడంతో వేతనంతో బతికే కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. పెంచిన ఇంటి పనులను వెంటనే తగ్గించకపోతే సిపిఎం ఆధ్వర్యంలో భవిష్యత్ పోరాటాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ కొల్లాపూర్ మండల కార్యదర్శి బి శివ వర్మ టౌన్ శాఖ కార్యదర్శి ఎం డి సలీం మండల్ నాయకులు భాస్కర్ నాయక్ మహమూద్ తదితరులు పాల్గొన్నారు.

బడిబయటి పిల్లల సర్వే ప్రారంభం

నవ తెలంగాణ -కందనూలు.

జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలలో 2023 - 24 సంవత్సరానికి సంబంధించి బడి బయట పిల్లల వివరాలను సేకరించడం జరుగుతుంది అని జిల్లా విద్యాశాఖధికారి గోవిందరాజు తెలిపారు. ప్రతి సంవత్సరము జనవరి నెలలో బడిబయటి పిల్లల సర్వే చేశారు. ఇందులో భాగంగా ఈనెల 6 నుంచి 18 వ తేదీ వరకు జిల్లాలో గల 57 స్కూల్ కాంప్లెక్స్ ల పరిధిలో గల సిఆర్పిలు కాంప్లెక్స్ హెడ్మాస్టర్లు మరియు ఎంఈఓ లు సహకారంతో వారి కాంప్లెక్స్ పరిధిలోని గ్రామాలలో ఇంటింటి సర్వే చేసి 6 నుంచి 14 సంవత్సరాలు బడి బయట పిల్లల వివరాలను సేకరించి బడిలో చేర్పిస్తున్నారు. అదేవిధంగా 15 నుంచి 19 సంవత్సరాల బడిబయటి పిల్లల వివరాలను సేకరించి వీరిని కళాశాలలో చేర్పించవలసి ఉంటుంది. బడి బయటి పిల్లల వివరాలను ప్రబంధు పోర్టల్లో ఈనెల 19 నుంచి 25 వరకు మండల స్థాయిలో నమోదు చేయవలసి ఉంటుంది.

పేదలకు మెరుగైన వైద్యం : ఎంపీ

వంగూరు : వినుత సంక్షేమ పథకాల అమలుతో అన్ని వర్గాల ప్రజలకు అందిస్తూ సీఎం కేసీఆర్ పాలనలో తెలంగాణ ప్రభుత్వం దేశంలోనే మొదటి స్థానంలో నిలుస్తుందని నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యుడు పోతుగంటి రాములు అన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా వంగూర్ మండలంలోని కోనేటి పురం గ్రామానికి చెందిన చంద్రయ్య కు మంజూరైన 20వేల రూపాయల చెక్కను శనివారం ఎంపీ పోతుగంటి రాములు హైదరాబాద్ నగరంలోని తన ఛాంబర్ లో లబ్ధిదారునికి అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్నారు.సబ్బండ వర్గాల సంక్షేమమే లక్ష్యంగా సీఎం కేసీఆర్ నాయకత్వంలోని తెలంగాణ ప్రభుత్వం పని చేస్తుందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.

ఈనెల 18న దళిత బంధు అభినందన సభ



నవతెలంగాణ- పెద్దకొత్తపల్లి

మండల కేంద్రంలో తెలంగాణ దండోరా ముఖ్య కార్యకర్తల సమావేశం శనివారం నాయకులు నిర్వహించారు. ఈ సమావేశాలు ముఖ్యఅతి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్మూరి రాములు మాదిగ హాజరై నారు. అనంతరం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దళితుల అభివృద్ధి కోసం దళిత బందు పథకాన్ని స్వాగతిస్తూ మొదట విడతకు వంద మందిని ఎంపిక చేసి నందుకు తెలంగాణ దండోరా వ్యవస్థాపక అధ్యక్షుడు రాముమాదిగ గారి ఆధ్వర్యంలో ఈనెల 18న. కొల్లాపూర్ లో దళిత బంధువ అభినందన సభ నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.ఈ అభినంద సభకుతెలంగాణ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ బండ శ్రీనివాస్ ఢిల్లీ అధికార ప్రతినిధి మంద జగన్నాథం .నాగర్కర్నూల్ పార్లమెంట్ సభ్యులుఎంపీ పోతుగంటి రాములు. కొల్లాపూర్ ఎమ్మెల్యే హర్షవర్ధన్ రెడ్డి, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజ్ ,నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ,నాగర్ కర్నూల్ జడ్పీ చైర్మన శాంత కుమారి హాజరవుతు నా రని ఆయన తెలిపారు. సమావేశానికిఆయన కొల్లాపూర్ తాలూకాలో ఉన్న ఏడు మండలాల్లో దళితులంతా హాజరై ఆయన కోరారు.సభను పార్లమెంట్ ఇన్చార్జి మంతటిగోపి మాదిగ.నాగర్ కర్నూల్ జిల్లా.తెలంగాణా దండోరా అధ్యక్షులుబోల్లే విష్ణు మాదిగ. బొల్లె రామకృష్ణ.తుపాకుల వెంకటేష్ .గడ్డం యాదగిరి. మల్లికార్జున్. కడతాల విజయ్ .భాస్కర్.సుభాష్. చిరంజీవి. తదితరులు పాల్గొన్నారు.

గ్రామ అభివృద్ధికి తోడ్పాటుందిస్తాం

వెల్దండ : కల్వకుర్తి నియోజకవర్గంలోని గ్రామల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తామని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని చెరుకూరు గ్రామంలో శనివారం ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి పర్యటించారు.ఈ సందర్భంగా గ్రామస్థులు డప్పులతో ఘన స్వాగతం పలికారు.రాఘవేందర్ రెడ్డి గ్రామంలో ఉన్న పలు దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్థుల కోరిక మేరకు దేవాలయాల అబివృద్ధికి కృషి చేస్తానని సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు రామచంద్రయ్య , గోపాల్ నాయక్ , వార్డు సభ్యులు భీమరాజు , లాలయ్య, రమేష్ , బాషా, గ్రామస్తులు మహేష్ ఐక్యత ఫౌండేషన్ సభ్యులు రమేష్ నాయక్ జగన్ చంద్రశేఖర్ రాహుల్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేత

పెద్దకొత్తపల్లి : మండలం మర్రికల్ గ్రామానికి చెందిన ఘఘుషి ఆకస్మికంగా మరణించారు. ఈ విషయం తెలుసుకున్న మండల ఎంపీపీ లిశ్రీ సూర్య ప్రతాప్ గౌడ్‌లి గారు,వారి కుటుంబానికి 10000, రూ,ఆర్థిక సహాయం తమ అనుచరుల చేత వారి కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమం లో వార్డ్ మెంబర్ లికొల్లే ఈ శ్వర్,మండల కో ఆప్షన్ మెంబర్ లిహబీబ్‌లి గారు,మరియు గ్రామ నాయకులు లినక్క స్వామి,కకం చిన్నయ్య,అల్లావుద్దీన్,పుట్ట చిన్నయ్య,లింగ స్వామి, బంగారయ్య, అశోక్, భాస్కర్,రాముడులి తదితరులు పాల్గొన్నారు.

సంస్కృతి సంప్రదాయాలకు నిదర్శనం



నవతెలంగాణ - ఊరుకొండ

తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనం.. ఆడపడుచుల అభిమాన పండగ సంక్రాంతి ముగ్గుల సంబరాలు అని శ్రీ వేంకట బాల్ రామయ్య పాఠశాల చైర్మన్ సామల తిరుపతయ్య అన్నారు. శనివారం ఊర్కొండ మండల కేంద్రంలోని శ్రీ వేంకట బాల్ రామయ్య పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులకు నిర్వహించిన ముగ్గుల పోటీలో 30 మంది పాల్గొనీ వేసిన రంగురంగుల రంగవల్లులు (ముగ్గులు) చూపరులను ఆకట్టుకున్నాయి. అనంతరం విద్యార్థులు అద్భుతమైన సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో పాఠశాల చైర్మన్ సామల తిరుపతయ్య, పాఠశాల డైరెక్టర్ సామల గీత, ప్రిన్సిపాల్ తంగచెన్ లు మాట్లాడుతూ.. సంక్రాంతి పండుగ పల్లె జీవనాన్ని, ఉనికిని ప్రతిబింబిస్తుందని, రైతులకు ఎంతో ముఖ్యమైన పండుగ అని తెలియజేశారు. ప్రకృతిని గౌరవిస్తూ, ప్రకృతిని ఆరాధిస్తూ మనిషి జీవితాన్ని కొనసాగించాలని.. సంక్రాంతి పండుగ ప్రకృతి పండుగ అని తెలిపారు. సాంస్కృతిక అంశాలు మానసిక వికాసానికి, శారీరక ఆరోగ్యానికి, ఏకాగ్రతకు ఎంతగానో దోహదపడుతాయని తెలియజేశారు. అనంతరం పోటీలో విజేతలుగా నిలిచిన విద్యార్థుల తల్లిదండ్రులు.. ప్రథమ బహుమతి పదులె పునమ్ పరమేష్ మాధారం, ద్వితీయ బహుమతి మల్లికేడి కల్పనఉసేన్ మాధారం, తృతీయ బహుమతి కుడుముల పావనిజంగారెడ్డి ముచ్చర్ల పల్లి గార్లకు బహుమతుల ప్రధానం చేశారు. అదేవిధంగా పాఠశాల ఉపద్యాయురాళ్లకు నిర్వహించిన ముగ్గుల పోటీ విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, యువత, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థినీ విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

పత్రికలు ప్రజాస్వామ్యానికి నిలువుటద్దాలు.

నవ తెలంగాణ కందనూలు

పత్రికలు ప్రజాస్వామ్యానికి నిలువు టద్దాల వంటివన్నీ నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్ అన్నారు. శనివారం కలెక్టర్ కాపు కార్యాలయంలో నవ తెలంగాణ నూతన క్యాలెండర్ను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి వార్తాపత్రికలు ప్రధాన భూమిక పోషిస్తున్నాయని అన్నారు నవ తెలంగాణ లాంటి పత్రికలు ప్రస్తుత ఈ సమయంలో ఎంతైనా అవసరం మనీ ఆయన అభిప్రాయపడ్డారు ఎన్ని కష్టాలు వచ్చిన నీతిగా నిజాయితీగా ఉండి పనిచేస్తున్న జర్నలిస్టులకృషి అభినందనీయం అన్నారు ఈ కార్యక్రమంలో నవ తెలంగాణ నాగర్ కర్నూల్ జిల్లా రిపోర్టర్ బాదం పరమేశ్వర్ డివిజన్ ఇంచార్జి రమేష్ మండల రిపోర్టర్లు భాను ప్రకాష్,, పరుశరాముడు పాల్గొన్నారు.

నవతెలంగాణ 2023 క్యాలెండర్ విడుదల



నవతెలంగాణ- తాడూర్

నవతెలంగాణ క్యాలెండర్ విడుదల చేసిన తహసీల్దార్ కార్తీక్ కుమార్ ఎంపీడీఓ గంగా మోహన్ శనివారం మండలం కేంద్రలో ఎంపీడీఓ సమావేశ హాల్ విడుదల చేశారు అంతరం వారు మాట్లాడుతూ నిజాలను నిర్భయంగా రాసే పత్రిక నవతెలంగాణ అన్ని అన్నారు నాటి ప్రజాశక్తి నుండి నేటి నవతెలంగాణ వరకు ప్రజల ప్రాక్షనఉంటూ ప్రజలా సమస్య పై పోరడుతుంది అన్ని అన్నారు కార్యక్రమం డిప్యూటీ తహసీల్దార్ మహ్మద్ అల్లి శేఖర్ నవతెలంగాణ గడ్డం బంగారయ్య పర్శరాములు శ్రీశైలం ఎంపీడీఓ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ఫోర్ వీలర్స్ డ్రైవర్స్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ

కందనూలు : తెలంగాణ ఫోర్ వీలర్స్ డ్రైవర్స్ హయ్యర్ వెహికల్ అసోసియేషన్ నాగర్ కర్నూలు జిల్లా నూతన క్యాలెండర్ ను జిల్లా కలెక్టర్ పి ఉదయ్ కుమార్, అదనపు కలెక్టర్ మోతిలాల్ శనివారం క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డ్రైవర్లు నిర్లక్ష్యంగా డ్రైవింగ్ చేయవద్దని జాగ్రత్తలు పాటిస్తూ గమ్యేస్తానాలకు సురక్షితంగా చేరవేయాలన్నారు. కార్యక్రమంలో అధ్యక్షులు శ్యాంసుందర్ రెడ్డి ఉపాధ్యక్షులు పాండు శ్రీను రామకృష్ణ శంకర్ వహీద్ శివ విజయ్ అశోక్ పాల్గొన్నారు.

మరమ్మతులకు నోచుకోని కల్వర్ట్



నవతెలంగాణ- వంగూరు

వంగూరు మండలం లోని వెలుమల్లపల్లి వంగూరు ను కలుపుతున్న రోడ్డు మార్గమధ్యంలో కల్వర్ట్ మరమ్మతులకు నోచుకోకపోవడంతో వేలు మల్లపల్లి వంగూరు రెండు ఊర్ల ప్రజలు రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు పాలకుల దృష్టికి తీసుకువెళ్తే ఫలితం లేకపోయిందని ఇరువురు గ్రామ ప్రజలు వెల్లడించారు. మొదలు కల్వర్ట్ నిర్మించి రోడ్డు పనులు చేపడతారు కానీ, గుత్తేదారులు రోడ్లు వేసి చేతులు దులుపుకొని కల్వర్టు వెయ్యకపోవటంలో ఆంతర్యం ఏంటి అని పలువురు చర్చిస్తున్నారు. నాణ్యత ప్రమాణాలు లోపించడం వల్లనే వేసిన రోడ్లు కూడా తెగిపోవడం జరుగుతుందని తెలిపారు. ఇబ్బందులు పడుతూ వంగూరు గేటు మీదుగా వెలుమల్లపల్లి గ్రామానికి వెళ్లవలసిన పరిస్థితి ఏర్పడిందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ తీసుకుని, మరియు పాలకులు దృష్టి పెట్టి వెంటనే మరమ్మతులు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

బదిలీలు ప్రమోషన్లు చేపట్టాలి : యూటీఎఫ్



నవతెలంగాణ- ఉండవల్లి.

ఉపాధ్యాయుల బదిలీలు ప్రమోషన్లు వెంటనే చేపట్టాలని యుటిఎఫ్ సీనియర్ నాయకులు జిల్లా కార్యదర్శి మద్దిలేటి డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యుటిఎఫ్ క్యాలెండర్ను డైరీ ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించడంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని వారి విమర్శించారు. ఈ నెల 13 14 15 తేదీల్లో హైదరాబాద్ లో జరిగే రాష్ట్ర మహాసభలకు అత్యధిక సంఖ్యలో ఉపాధ్యాయులు తరిరావాలని వారి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మద్దిలేటి వెంకటరాముడు చిన్న నాయకులు గరీబ్ భాషా సురేష్ సుధాకర్ భరత్ కుమార్ లక్ష్మణ్ పాల్గొన్నారు.

మృతిని కుటుంభానికి ఆర్థిక సహాయం

పెద్దకొత్తపల్లి : మండల పరిధిలోని మర్రికల్ గ్రామానికి చెందిన పుట్టబంగారయ్య ఆకస్మికంగా మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న మండల ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడ్ వెంటనే స్పందించి బాధ్యత కుటుంభానికి 10000, రూపాయల శనివారంఆర్థిక సహాయం తమ అనుచరుల చేత వారి కుటుంభానికి అందజేయడం జరిగింది. ఆపదలో ఉన్న మమ్ములను విషయం తెలిసిన వెంటనే తన వంతు సహాయంగా పదివేల రూపాయలు అందజేసినందుకు కుటుంబ సభ్యులు ఎంపీపీ సూర్య ప్రతాప్ గౌడుకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వార్డ్ మెంబర్ కొల్లే ఈ శ్వర్,మండల కో ఆప్షన్ మెంబర్ హబీబ్ ,మరియు గ్రామ నాయకులు నక్క స్వామి,కకం చిన్నయ్య, అల్లావుద్దీన్,పుట్ట చిన్నయ్య, లింగస్వామి, బంగారయ్య, అశోక్,భాస్కర్,రాముడులి తదితరులు పాల్గొన్నారు.

'జీవో 317ను రద్దు చేయాలి '



నవతెలంగాణ - తిమ్మాజిపేట

గతంలో సీఎం కేసీఆర్ ఎవరి సొంత జిల్లాలలో వారు ఉద్యోగులు ఉద్యోగం చేసుకోవచ్చని తెలిప్పారని తీరా 317 జీవో విడుదలతో పరాయి వాళ్లము అయ్యామని టియుపియుఎస్ మండల అధ్యక్షుడు వేణుగోపాల్ ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం భోజనం విరామ సమయంలో పిఆర్టియుటి యుపియుఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో పలువురు ఉపాధ్యాయులు ఎంపీపీ రవీంద్రనాథ్ రెడ్డి, డిప్యూటీ తాసిల్దార్ రాజేందర్ రెడ్డి, సీనియర్ అసిస్టెంట్ రఘునందన్ గారికి వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రాష్ట్ర శాసనసభలో సొంత జిల్లాలలోనే ఉద్యోగులు విధులు నిర్వహించుకునేలా జీవో తెస్తామని 317 జీవో తెచ్చి అన్ని విధాలుగా తమను అవస్థల పాలు చేశారని ఆరోపించారు. జీవో కారణంగా ఉద్యోగులు తమ సొంత జిల్లాలు వదిలి సుదూర ప్రాంతాల జిల్లాలకు బదిలీ కావడంతో ఇంటివద్ద పిల్లలు, వృద్ధులైన తల్లిదండ్రులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. 317 జీవో సాకుతో సీనియారిటీ పేరా కొందరు ఉద్యోగ సంఘాల నాయకులు పట్టణ ప్రాంతాలకు బదిలీ చేసుకొని విధులు నిర్వహిస్తున్నారనీ అన్నారు. ప్రభుత్వం తెచ్చిన జీవో కారణంగా 15 మంది ఉద్యోగులు తమ ప్రాణాలను పోగొట్టుకున్నారని ఆయన అన్నారు. ఇప్పటికైనా ఎమ్మెల్యేలు, మంత్రులు, రాష్ట్ర అధికారులు ఉపాధ్యాయ ఉద్యోగుల కు ఇబ్బందికరంగా మారిన 317 జీఓ ను రద్దుచేసి సొంత జిల్లాలలోనే విధులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు జిల్లా ఉపాధ్యక్షులు జయపాల్ రెడ్డి, ఉపాధ్యాయులు సురేష్, శ్రీవాణి, లలిత, ప్రియా, సోనీ, మృదుల, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

11న ప్రాథమిక ఉపాధ్యాయులకు టీఎల్ఎం మేళా

కందనూలు : ఎఫ్ఎల్ఎన్ - అమలులో భాగంగా 11న జిల్లా స్థాయిలో ప్రాథమిక ఉపాధ్యాయులకు టీఎల్ఎం మేళాను నాగర్ కర్నూల్ పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలలో నిర్వహించనున్నట్లు డిఈఓ గోవిందరాజులు ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని అన్ని మండల విద్యాశాఖాధికారులు, ఎఫ్ఎల్ఎన్ మండల నోడల్ అధికారులు, క్లస్టర్ నోడల్ అధికారులు జిల్లా స్థాయిలో విజయవంతంగా నిర్వహించేందుకు కృషి చేయాలన్నారు.

కబడ్డీ పోటీలు ప్రారంభం

గట్టు : మండలం పరిధిలోని లింగా పురం శ్రీఆంజనేయస్వామి ఉత్సవాల సందర్భంగా గ్రామంలో జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు నిర్వహించారు. కాంగ్రెస్ యువ నాయకుడు తుమ్మలపల్లి గట్టు రవన్న హాజరై కబడ్డీ పోటీలను ప్రారంభించారు. అనంతరమైన మాట్లాడుతూ గ్రామాలలోని పండుగలగాని జాతరలో గాని పోటీలు జరగడం వల్ల వివిధ గ్రామాల నుంచి గ్రామాలలోని క్రీడలకు పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలోని క్రీడాకారులు గ్రామీ యువకులు తదితరులు పాల్గొన్నారు

పెండింగ్ లో ఉన్న ధరణి సమస్యలు వెంటనే పరిష్కరించాలి

నవతెలంగణ- ధరూర్

పెండింగ్ లో ఉన్న ధరణి సమస్యలు వెంటనే పరిష్కరించాలని జిల్లా అదనపు కలెక్టర్ అపూర్వ చౌహాన్ తహసీల్దారులకు ఆదేశించారు.శనివారం జిల్లా కల్లెక్టరేట్ సమావేశము హాలు నందు ధరణి, పల్లె ప్రకృతి వనాలు తదితర అంశాలపై తాసిల్దారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూ సంబంధిత ధరణి ద్వారా భూముల సమస్యలను పరిష్కరించేందుకు తహసీల్దార్ లు కృషి చేసి మండలం వారిగా పెండింగ్ ఉన్న వాటిని సత్వరమే పరిష్కరించాలన్నారు. టిఎం 33, జిఎల్ఎం, సమస్య లపై పై ప్రత్యేక దృష్టి సారించి పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. జిల్లాలోని మండలాలలో బృహత్ పల్లె ప్రకృతి వనాల భూసేకరణ,వాటి గుర్తింపు పనులు త్వరగా పూర్తిచేసి నివేదికలు పంపాలని తహసిల్దార్లకు ఆదేశించారు. ఈ సమావేశంలో సుపరింతెన్డేంట్ రాజు, అసిస్టెంట్ డిఆర్ డి డి ఏ నాగేంద్రం, అన్ని మండలాల తాసిల్దారులు, తదితరులు పాల్గొన్నారు.

బడి బయట ఉన్న పిల్లలు గుర్తించాలి

నవతెలంగాణ- గట్టు

మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో ఎంయు కొండారెడ్డి ఆధ్వర్యంలో ఎఫ్ ఎల్ ఎన్ సమీక్ష సమావేశం నిర్వహించారు ఆరు సమస్య 14 సంవత్సరాలలోపు పిల్లలకు మరియు 14 నుంచి 19 సంవత్సరాలు వివరాలు సేకరించాలని ఎంఈఓ కొండారెడ్డి ఉపాధ్యాయులు తెలియజేశారు ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమంలో అమలు తీరును విద్యార్థుల ప్రగతినీ ఆన్లైన్ లో నమోదు చేయాలని ఆయన అన్నారు ఎండిఎం రిపోర్టును త్వరగా ఇవ్వాలని ఆదేశించారు.వి ఈ ఆర్ రిజిస్టర్, అప్డేషన్ చేయాలన్నారు ఎస్ఏ వన్ ఎఫ్ ఏ 3 రిపోర్ట్స్ సబ్మిట్ చేయగలరు అన్నారు ఎండిఎం మొబైల్ యాప్/ ఎస్ఎంఎస్ రోజువారి వివరాలు పంపగలరు. ఎస్ ఎస్ సి నామినల్ రోల్స్ సబ్మిషన్ చేయగలరు ఆయన తెలియ చేశారు కార్యక్రమంలోని,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఓబులేసు నర్సింలు రుక్మతుల్ల వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిఆర్పి లు . రమేశ్ గౌడ్, శ్రీధర్, నర్సింహులు తదితరులు పాల్గన్నారు.

ఘనంగా ఆంజనేయ స్వామి జాతర రథోత్సవం

గట్టు : మండల పరిధిలోని ఆలూరు గ్రామంలో ఆంజనేయ స్వామి (జాతర)సందర్భంగా శుక్రవారం రాత్రి స్వామివారి రథోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. కార్యక్రమానికి గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కొబ్బరికాయ కొట్టి రథోత్సవం పాల్గొన్నారు అనంతరం ఎమ్మెల్యే చేతుల మీదుగా క్రికెట్ క్రీడలో గెలుపొందిన వారికి మొదటి, ద్వితీయ తృతీయ బహుమతులు అందచేశారు. చిన్నారులు వివిధ రకాల అలంకరణలతో ప్రదర్శనలు చేశారు ఎమ్మెల్యే కి గ్రామ సర్పంచ్ మల్లమ్మ గ్రామ పెద్దలు కలిసి ఆంజనేయస్వామి రూపం గల జ్ఞాపకం అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామంలో జాతర సందర్భంగా ప్రతి ఇంట్లో పండగ వాతావరణం కనిపిస్తుందన్నారు. . ఈ కార్యక్రమంలో ఎంపీపీ విజయ్ జెడ్ పి టి సి రాజశేఖర్, సర్పంచ్ మల్లమ్మ ఎంపీటీసీ ఆనంద్ గౌడ , బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు ఆలూరు రాము శెట్టి, గద్వాల తిమ్మప్ప, గోవిందు, మేస్త్రీ తిమ్మప్ప, డీలర్ తిమ్మప్ప, జగదీశ్వర్ రెడ్డి, మహేష్ గౌడ్ నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పిఆర్టియు క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ- గట్టు

మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో టిఆర్టియు క్యాలెండర్ ఆవిష్కరానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాధికారి కొండారెడ్డి తో పాటు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులైన నరసింహ ఓబ్లేస్ రుక్మతుల్లా ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో మండల పిఆర్టియు అధ్యక్షుడు టి రంగన్న ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్ వివిధ పాఠశాలల పిఆర్టియు కార్యకర్తలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అనాథ పిల్లలను ఆదుకున్న ఎస్పీ రజిత రతన్ కుమార్.



నవతెలంగాణ ఉండవల్లి.

తల్లిదండ్రులు కోల్పోయిన అనాథ పిల్లలకు జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ రంజిత్ రతన్ కుమార్ పదివేల రూపాయలు ఆర్థిక సాయం తోపాటు నిత్యవసర సరుకులు సంవత్సరం వరకు దుస్తులు అందజేశారు. శనివారం నాడు మీకోసం మేము సైతం అనే ప్రోగ్రామ్ ద్వారా ఉండవల్లి ఎస్ఐ బాలరాజు ఆధ్వర్యంలో ఆ కుటుంబాన్ని భరోసా కల్పించారు. వివరాల్లోకి వెళితే మండల పరిధిలోని కంచుపాడు గ్రామంలో శాంతమ్మ ఉసినేని దంపతులకు ముగ్గురు కూతుళ్లు పుష్పావతి మమత చైతన్య ముగ్గురు ఆడపిల్లలకు జోగులమ్మ గద్వాల జిల్లా ఎస్పీ రజిత రతన్ కుమార్ ఆ కుటుంబానికి సరిపడినంత నిత్యావసర వస్తువులు అందజేశారు. కుటుంబానికి చేదోడు వాదోడుగా ఉంటామని పోలీస్ శాఖ నుంచి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని వారు తెలిపారు. కార్యక్రమంలో ఏఎస్ఐ అయ్యన్న పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు .

కంటి వెలుగుపై సమీక్ష

నవతెలంగాణ ఉండవల్లి.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని సోమవారం నాడు ఉదయం 11 గంటలకు అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహిస్తున్నట్లు మానవపాడు మండల ఎంపీడీవో రమణ అన్నారు శనివారం నాడు గౌరా ఎంపిటిసి లకు సర్పంచులకు పంచాయతీ కార్యదర్శులకు ఉపాధి సిబ్బందికి సమాచారం చేరవేసేందుకు అధికారులు చర్యలు తీసుకునట్లు వారు తెలిపారు. ఈనెల 18 నుంచి కొనసాగే కంటి వెలుగు కార్యక్రమాన్ని అన్ని విధాలుగా విజయవంతంగా నడిపేందుకు సమావేశాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు అధికారులందరూ బాధ్యతగా హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమం ఎంపీపీ కోట్ల అశోక్ రెడ్డి అధ్యక్షతన నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు

మూడు బండ్ల గిరాకీ పోటీలు ప్రారంభం

నవతెలంగాణ గట్టు

మండలం పరిధిలోని సల్కాపురం గ్రామములో గోకర్మయా ఉర్సు సందర్భంగా మూడు బండ్ల గిరుక పోటీలను ప్రారంభించిన గట్టు మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పి రామకృష్ణ రెడ్డి ప్రారంభిచారు.మొత్తం 8జతల ఎద్దులు ఇందులో పాల్గొన్నారుఈ కార్యక్రమంలో గట్టు మండల కొఆప్షన్ వాహబ్, గట్టు మండల టిఆర్ఎస్ పార్టీ నాయకులు జీ బజారి,చిన్నోనిపల్లి ఈరన్న,ఎస్ రాము నాయుడు,, టిఆర్ఎస్ వెంకటేష్ సంతోష్, వెంకటన్న,గోవిందు,రంగస్వామి,నరేష్,గురు,తిమ్మప్ప,గుండన్న,మౌలాలి, నవీన్ చారి ,కృష్ణ,జయరాజ్,దుబ్బు రాజు,శేఖర్,నల్లరాజు,తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ మార్కెట్ యార్డు ఛైర్మన్‌కు ఘనంగా సన్మానం

నవతెలంగణ -ధరూర్

గద్వాల జిల్లా కేంద్రంలోని మున్సిపల్ ఛైర్మన్ బి.యస్.కేశవ్ స్వగృహం నందు నూతన వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ నియామకమైన పచ్చర్ల శ్రీధర్ గౌడ్‌ని ఛైర్మన్ కేశవ్ పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో ఘనంగా సత్కరించి మిఠాయి తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ మున్సిపల్ ఛైర్మన్ కేశవ్ గారికీ శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ టీ.శ్రీను, జిల్లా నాయి బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు భగీరథ వంశీ,మాజీ వ్యవసాయ మార్కెట్ యార్డ్ వైస్ ఛైర్మన్ యూసుఫ్ ,బిఆర్‌యస్ పార్టీ నాయకులు నాగులు యాదవ్ గోనెగండ్ల జగదీష్ వీరేష్ గాంధీ చిరు పాల్గొన్నారు.

ఆలయాలను దర్శించుకున్న హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్

నవ తెలంగాణ- అలంపూర్

ఐదవ శక్తిపీఠం జోగులాంబ, బాల బ్రహ్మేశ్వర ఆలయాలను శనివారం ఆంధ్రప్రదేశ్ హైకోర్టు రిజిస్టర్ జనరల్ లక్ష్మన్ రావు, కర్నూలు జిల్లా జడ్జి శ్రీనివాసరావు, కర్నూల్ సీనియర్ సివిల్ జడ్జి దినేష్ రావు దర్శించుకున్నారు. వీరికి ఆలయ అర్చకులు సాధన స్వాగతంపలికి జోగులాంబ బాల బ్రహ్మేశ్వర ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరి వెంట అలంపూర్ కోర్టు జూనియర్ అసిస్టెంట్ చిన్నరాజు ఉన్నారు.



బడి బయట పిల్లలను గుర్తించాలి : ఎంఈఓ



నవతెలంగాణ- గట్టు

మండల కేంద్రంలోని ఎమ్మార్సీ భవనంలో ఎంయు కొండారెడ్డి ఆధ్వర్యంలో ఎఫ్ఎల్ఎన్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆరు సమస్య 14 సంవత్సరాలలోపు పిల్లలకు మరియు 14 నుంచి 19 సంవత్సరాలు వివరాలు సేకరించాలని ఎంఈఓ కొండారెడ్డి ఉపాధ్యాయులు తెలియజేశారు ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమంలో అమలు తీరును విద్యార్థుల ప్రగతినీ ఆన్లైన్ లో నమోదు చేయాలని ఆయన అన్నారు ఎండిఎం రిపోర్టును త్వరగా ఇవ్వాలని ఆదేశించారు. వితఆర్ రిజిస్టర్, అప్డేషన్ చేయాలన్నారు ఎస్ఏ వన్ ఎఫ్ ఏ 3 రిపోర్ట్స్ సబ్మిట్ చేయగలరు అన్నారు ఎండిఎం మొబైల్ యాప్/ ఎస్ఎంఎస్ రోజువారి వివరాలు పంపగలరు కార్యక్రమంలో,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఓబులేసు నర్సింలు, వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిఆర్పిలు రమేశ్ గౌడ్, శ్రీధర్, నర్సింహులు పాల్గన్నారు

ప్రహారిగోడ నిర్మాణానికి శంకుస్థాపన

నవ తెలంగాణ - అలంపూర్

అలంపూర్ పట్టణంలోని వాల్మికి దేవాలయానికి ప్రహరీ గోడ నిర్మాణానికి 4 లక్షల రూపాయలతో ఎమ్మెల్యే అబ్రహం శనివారం శంకుస్థాపన చేశారు. వాల్మీకుల అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే అబ్రహం అన్నారు. ఈ కార్యమానికి మున్సిపల్ చైర్ పర్సన్ మనోరమవెంకటేష్, వాల్మీకి ఐక్య పోరాట సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మద్దిలేటి, శేసన్న, బైరపూరం రమణ, లింగనవాయి దనుజయ, ఎర్రవల్లి ఎంపీటీసీ నీలి శ్రీనివాసులు, రమేష్ నాయుడు, అలంపూర్ అధ్యక్షుడు నారాయణ, రామనాయుడు, భీమవరం అధకార్ నాయుడు, ధర్మవరం నారాయ, వేణుగోపాల్, కోనేరు చిన్న కృష్ణయ్య, బైరాన్పల్లి వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ నరసింహనాయుడు, బుక్కపురం మాజీ సర్పంచ్ మద్దిలేటి, దేవేందర్, మహేష్, సంజీవనాయుడు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు చట్టాలపై అవగాహన



నవ తెలంగాణ -నారాయణపేట టౌన్

జిల్లా కేంద్రంలోని లిటిల్ స్టార్ హైస్కూల్ లో శనివారం న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా లీగల్ సెల సర్వీసెస్ అథారిటీ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రతి విద్యార్థి చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. విద్యార్థులు చదువుతో పాటు సామాజిక స్పృహ కలిగి ఉండాలని సూచించారు. ఉదయాన్నే లేవడం వ్యాయామం చేయడం తల్లిదండ్రులకు చిన్న చిన్న పనులలో సాయపడను వంటి మంచి లక్షణాలను విద్యార్థులు అలవర్చుకోవాలని తెలిపారు. విద్యార్థులు తప్పులు చేసి భవిష్యత్తును నాశనం చేసుకోరాదని అన్నారు. బీదవారు వివిధ కేసులలో లాయర్లను నియమించుకునే స్తోమత లేని పేదవారికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థను ఆశ్రయించి న్యాయం పొందాలని అన్నారు. జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఫోక్సో యాక్టివ్ గురించి తెలిపారు విద్యార్థులు చిన్ననాటి నుండి నాయకత్వ లక్షణాలు కలిగి ఉండాలని అన్నారు. కార్యక్రమంలో ఎస్సై సురేష్ గౌడ్, న్యాయవాదులు సతీష్ గౌడ్, నందు నామాజీ, రఘువీర్ యాదవ్, హై స్కూల్ కరస్పాండెంట్ కిరీటి గౌడ్, పాఠశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

మార్కెట్ ఛైర్మన్ పదవి ముదిరాజులకు కేటాయించాలి

నవతెలంగాణ- మక్తల్

మక్తల్ మార్కెట్ ఛైర్మన్ పదవిని ఈసారి కచ్చితంగా ముదిరాజులకే కేటాయించాలని నియోజకవర్గ ముదిరాజ్ యూత్ లీడర్ కల్లూరి రవికుమార్ డిమాండ్ చేశారు. ఈసారి దక్కకపోతే అటు వచ్చేసారి మార్కెట్ ఛైర్మన్ పదవి ఎస్సీలకు రిజర్వు కావడంతో.. కనీసం ఐదారేళ్ల ముదిరాజులకు మార్కెట్ ఛైర్మన్ పదవి దక్కదని అన్నారు. దశాబ్దాల తరబడి మక్తల్ మార్కెట్ ఛైర్మన్ పదవి ముదిరాజులకు అందని ద్రాక్ష లాగా మారిందని.. నియోజకవర్గంలోనే అత్యంత బలమైన సామాజిక వర్గమైన ముదిరాజులకు ఈసారి తప్పకుండా మార్కెట్ ఛైర్మన్ పదవిని కేటాయించాలని కోరారు. దాదాపుగా 30 సంవత్సరాలుగా మక్తల్ మార్కెట్ ఛైర్మన్ పదవి ముదిరాజులకు అందలేదని వాపోయారు. ఈసారి మక్తల్ మార్కెట్ ఛైర్మన్ పదవి జనరల్ లేడీ కి రిజర్వేషన్ కావడంతో.. ఈ పదవిని ముదిరాజ్ మహిళకు కేటాయించాలని కోరారు. వచ్చేసారి మక్తల్ మార్కెట్ ఛైర్మన్ పదవి ఎస్సీలకు రిజర్వ్ కావడంతో ఇప్పుడు దక్కకపోతే మరో అయిదారేళ్ల వరకు ముదిరాజులకు దొరికే అవకాశం లేదని.. ఖచ్చితంగా ఈసారి కేటాయించాల్సిందేనని డిమాండ్ చేశారు. దీంతోపాటు నియోజకవర్గంలో దాదాపుగా 25 శాతానికి పైగా ఉన్న ముదిరాజులకు... జనాభా శాతం ప్రకారం అన్ని పార్టీ, ప్రభుత్వ నామినేటెడ్ పదవులలో వాటా దక్కాల్సిందేనని తేల్చి చెప్పారు. జనాభా శాతం ప్రకారం పదవులు ఇవ్వాల్సిందేనని... లేకపోతే ముదిరాజులు సరైన సమయంలో సరైన రీతిలో బుద్ధి చెబుతారని అన్నారు. దీనిపై నియోజకవర్గ వ్యాప్తంగా ముదిరాజులకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించేందుకు చర్యలు చేపడతామన్నారు. మక్తల్ మార్కెట్ ఛైర్మన్ పదవి న్యాయబద్ధంగా ముదిరాజులకు దక్కాల్సిందేనని.. ముదిరాజ్ ప్రజల డిమాండ్ మేరకు పదవి కేటాయించాలని కోరారు.

విద్యార్థులకు అర్థమయ్యే విధంగా బోధించాలి : డీఈఓ

నవతెలంగాణ- నర్వ

ఉపాధ్యాయులు విద్యార్థులకు సులభతరంగా అర్థమయ్యే విధంగా పాఠాలను బోధించి నాణ్యమైన విద్యను అందించాలని నారా యణపేట జిల్లా విద్యాధికారి గోవిందరాజులు సూచించారు. శనివారం నర్వ మండల కేంద్రంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, కస్తూర్బా గాంధీ గురుకుల పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించి విద్యార్థుల హాజరు శాతాన్ని,పాఠశాలల్లో జరుగుతున్న పనుల వివరాలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. నర్వ ప్రాథమిక పాఠశాలలో మన ఊరు మన బడి పనుల పురోగతిని పరిశీలించి వివరాలను ప్రధానోపాధ్యాయులు మల్లేష్ ను అడిగి తెలుసుకున్నారు.అనంతరం కేజీబీవీ పాఠశాలకు సంబంధించిన విద్యార్థుల సంఖ్య,వసతుల వివరాలు, తదితర వాటిని ఎస్ఓ ను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందివ్వాలని ఉపాధ్యా యులను ఆదేశించారు. చుట్టుపక్కల పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ముఖ్యంగా పదవ తరగతి విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ ఉంచాలి అన్నారు.ఈ కార్యక్రమంలో సి ఆర్ పి నర్సింలు, ఆ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉన్నారు



రైతులపై అక్రమ కేసులను ఎత్తివేయాలి

- ఇథనాయిల్ కంపెనీ వ్యతిరేక పోరాటకమిటీ నాయకుల ఆందోళన



నవ తెలంగాణ- మరికల్

మండల పరిధిలోని చిత్తనూర్ గ్రామ లో రైతుల వ్యవసాయ భూములకు నీటిని తీసుకువెళ్లడానికి వేసుకున్న పైపులను ధ్వంసం చేస్తూ అక్రమంగా చట్ట వ్యతిరేకంగా ఇథనాయిల్ కంపెనీ వారు కోయిల్ సాగర్ నీటిని కంపెనీకి వాడుకునేందుకు తీసుకెళ్తున్న పైపులైన్ పనులను అడ్డుకున్న రైతులపై పెట్టిన అక్రమ కేసులను తక్షణమే ఎత్తివేయాలని కుల అసమానతల నిర్మూలన పోరాట సమితి ఆలిండియా కన్వీనర్ బండారి లక్ష్మయ్య ,రాష్ట్ర కో కన్వీనర్ చక్రవర్తి, నారాయణ పేట్ జిల్లా కన్వీనర్ లక్ష్మయ్య, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా కన్వీనర్ జీర్గల్ నాగేష్ అన్నారు. శనివారము, చిత్తనూర్, రాంపూర్, ఎక్లాస్పూర్, గ్రామాల రైతులతో చిత్తూరు కంపెనీ దగ్గర రాస్తారోకో నిర్వహించారు. కంపెనీ ఏర్పాటు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని భూగర్భ జలాలు కలుషితం కావడంతో తో పాటు వాతావరణ కాలుష్యం ,ఏర్పడుతుందని గ్రామస్తులు ఉన్నారు .రైతులపై కంపెనీ యజమాని పెట్టిన కేసులు వెనక్కి తీసుకోవాలని కుల అసమానతల నిర్మూలన పోరాట సమితి ఆల్ ఇండియా కన్వీనర్ బండారి లక్ష్మయ్య డిమాండ్ చేశారు. మరికల్ ,నర్వ, ధన్వాడ , పోలీసులు రైతులను అడ్డుకోగా పోలీసులతో, వాగు విధానానికి దిగారు. విషయం తెలుసుకున్న తాసిల్దార్ రామకోటి సంఘటన స్థలానికి చేరుకుని తాసిల్దార్ మాట్లాడుతూ కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని 24 గంటల సమయం ఇవ్వాలని చెప్పడంతో రైతులు వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు తహసీల్దార్ ఆదేశాల మేరకు ధర్నా విరమించారు. కాల్వకు పైపులైను వేసుకొని పంటలు పండించుకుని జీవనం కొనసాగిస్తున్నామని తెలిపారు. మా కడుపులు కొట్టొద్దని రైతులు విజ్ఞప్తి చేయడంతో పట్టించుకోకుండా ఒక సైతం ఇదే విషయాన్ని వివరించగా రైతులు లక్షలాది రూపాయలను నష్టం కలిగించారని ఆరోపిస్తూ 15 మంది మీద కేసులు నమోదు అయినట్లు పేర్కొనడం సరి కాదన్నారు.ఇథనాల్ కంపెనీ రైతులకు ఎలాంటి ప్రయోజనం చేకూర్చడానికి ఏర్పాటు చేస్తున్నారో తెలియదు, రైతులకు నష్టం వాటిల్లే కంపెనీ నిలిపివేయాలని డిమాండ్ చేశారు. కంపెనీని ప్రారంభిస్తే ఈ ప్రాంత రైతాంగానికి భవిష్యత్తులో నష్టాలు వాటిల్లే అవకాశం ఉందని .రైతులపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని, పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మణి వర్ధన్ రెడ్డి మురళి రిటైర్డ్ టీచర్ వెంకట్ రాములు సుదర్శన్ రావు కంపెనీ వ్యతిరేక పోరాట కమిటీ నాయకులు చక్రవర్తి చింతలయ్య ఎక్లాస్పూర్, చిత్తనూర్, రాంపురం, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

తెలంగాణ ప్రగతిశీల కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ అసోసియేషన్ ప్రథమ మహాసభ ను జయప్రదం చేయండి

నవతెలంగాణ - ధరూర్

ధరూర్ మండల కేంద్రంలోని హాస్టల్ దగ్గర,కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల నాన్ టీచింగ్ మరియు వర్కర్స్ అసోసియేషన్ కేజీబీవీ(ఐ ఎఫ్ టి య అనుబంధంఆధ్వర్యంలో రాష్ట్ర ప్రథమ మహాసభల గోడ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు గంజిపేట రాజు మాట్లాడుతూ.రాష్ట్ర ప్రభుత్వం కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ పట్ల నిర్లక్ష్యం వహిస్తూ వారితో వెట్టిచాకిరి చేయించుకుంటున్నారని అన్నారు. ఈనెల 11న హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో జరుగు తెలంగాణ ప్రగతిశీల కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రథమ మహాసభలను జయప్రదం చేయాలని ధరూర్ మండల్ కేంద్రం లో పోస్టర్ల ను ఆవిష్కరించారు . కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికులు అతి తక్కువ వేతనాలతో విధులు నిర్వర్తిస్తున్నారని అయిన కేసీఆర్ వారి వేతనాల పెంపుదల,పర్మినెంట్ చేయడంలో ఎందుకు అలసత్వం వహిస్తున్నారని ప్రశ్నించారు.ఇతర రాష్ట్రాలలో కేజీబీవీ లలో వేతనాలు మెరుగ్గా ఉన్నాయని అన్నారు. బంగారు తెలంగాణలో కనీసం వర్కర్స్ కు గుర్తింపు కార్డులు లేవని ఆవేదన వ్యక్తంచేశారు.కాంట్రాక్ట్,ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను పర్మినెంట్ చేస్తానని చెప్పి మోసం చేస్తే, ఒడిశాలో ఆ రాష్ట్ర ప్రభుత్వం 57 వేల మందిని క్రమబద్ధీకరణ చేసిందన్నారు.ఆవిధంగా తెలంగాణలో ఎందుకు క్రమబద్ధీకరణ చేయరని దుయ్యబట్టారు.కేజీబీవీలలో వంట వర్కర్స్,స్వీపర్, స్కావెంజర్లకు రక్షణ పరికరాల లకు వారంలో మూడు నైట్ డ్యూటీలను రద్దుచేసి రోస్టర్ పద్ధతిలో అమలు చేయాలని,హెల్త్ కార్డులు ఇవ్వాలని,ప్రతి స్కూల్ కి ఫైర్ సెఫ్టిని,వెహికిల్ ను ఏర్పాటు చేయాలని,కేర్ టేకర్ నియమించాలని డిమాండ్ చేశారు. ఈమహాసభలో వర్కర్స్ పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా కార్యదర్శి శశికళ,తిరుపతమ్మ, చంద్రకళ, నాగమ్మ, పదమ్మ జయమ్మ, జ్యోతి, హాలిమా, అలివేలు,నర్సమ్మ,హేమలత,మరియు మండల నాయకులు మహేష్,శాంతిరాజు పాల్గొన్నారు.



12న జాతీయ యూత్ డే

నవతెలంగాణ- ధరూర్

కమ్యూనిటి పోలీసింగ్ లో భాగంగా జాతీయ యూత్ డే (స్వామి వివేకానంద జయంతి ,జనవరి - 12) ను పురస్కరించుకొని జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో యువతకు మండల స్థాయిలో, జిల్లా స్థాయి లో క్రికెట్, వాలీబాల్ అథ్లెటిక్స్ 100, 200, 800 మీటర్స్ రన్నింగ్, లాంగ్ జంప్ క్రీడోత్సవాలు జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా జాతీయ యూత్ డే స్వామి వివేకానంద జయంతి, జనవరి-12 ను పురస్కరించుకొని యువతకు జిల్లా లోని అన్ని మండలాల స్థాయిలో, జిల్లా స్థాయిలో క్రికెట్, వాలీబాల్, అథ్లెటిక్స్ 100 మీటర్స్, 200 మీటర్స్, 800 మీటర్స్ రన్నింగ్ , లాంగ్ జంప్, పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ శ్రీ జె. రంజన్ రతన్ కుమార్ తెలిపారు. కమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా యువతను క్రీడల వైపు ప్రోత్సహించేందుకు అలాగే పోలీస్ జాబ్ లకు ప్రిపేర్ అయ్యే యువతకు ఉపయోగపడే విధంగా పై అథ్లెటిక్స్ పోటిలతో పాటు క్రికెట్ , వాలీబాల్ పోటీలు కూడా నిర్వహించారు. ఆయా గ్రామాలలో ఉండే యువత ఈ ఈవెంట్స్ లలో పాల్గొనదల్చిన వారు సంభందిత పోలీస్ పోలీస్ స్టేషన్ లలో 8వ తేది లోపు పేరు నమోదు చేసుకొని మండల స్థాయిలో పాల్గొనాలని తెలిపారు ఈవెంట్స్ లలో మండల స్థాయి లో మొదటి స్థానం లో నిలిచిన వారు మాత్రమే జిల్లా స్థాయిలో పోటీలలో పాల్గొనడానికి అర్హత పొందుతారని తెలిపారు.కావున ఈ ఈవెంట్స్ లలో పాల్గొనేందుకు ఆసక్తి గల యువత సంబంధిత పోలీస్ స్టేషన్ లో తమ వివరాలు జనవరి 8వ తేది సాయంత్రము లోపు నమోదు చేసుకొని క్రీడా పోటీలలో పాల్గొనాలని ఎస్పీ తెలిపారు.

చెత్తను పూర్తిగా తొలగించాలి

- కన్నెత్తి చూడని 29వ వార్డు ప్రజలు
- వాసనతో దుకాణదారులు, విద్యార్థులు అవస్థలు
- పట్టించుకొని పాలకులు



నవతెలంగాణ ధరూర్

గద్వాల మున్సిపాలిటీ కేంద్రం పరిశుభ్రతలో మంచి పేరున్న గద్వాల కేంద్రం. మున్సిపాలిటీ కేంద్రంలోని 29వ వార్డు లో అపరిశుభ్రంగా చెత్తను తొలగిస్తున్నారు. కన్నెత్తి చూడని జవాన్ ఈరన్న. చెత్తను అలాగే అసంపూర్తిగా తొలగించడంతో వాసనతో దుకాణదారులు, విద్యార్థులు అవస్థలు పడుతున్నారు కాలనీవాసులు . మున్సిపాలిటీ అధికారులు ఇప్పటికైనా స్పందించి పూర్తిగా తొలగించి అక్కడ బ్లీచింగ్ పౌడర్ లాంటి రసాయన పౌడర్ వెయ్యాలని స్థానికులు మున్సిపాలిటీ అధికారులను కోరుకుంటున్నారు..

భూ సమస్యలు పరిష్కరించాలి: రైతు సంఘం

కోడేరు : జిల్లాలోని రైతుల ధరణి సమస్యలు పరిష్కరించాలని కొల్లాపూర్ ఆర్డీవో హనుమంతు నాయక్ కు తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. కొల్లాపూర్ ఆర్డిఓ హనుమంత్ నాయక్ కోడేరు మండల తహసిల్దార్ కార్యాలయానికి వచ్చిన సందర్భంగా తెలంగాణ రైతు సంఘం కోడేరు మండల కమిటీ ఆధ్వర్యంలో వినతి పత్రం ఇచ్చారు. అనంతరం



తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎం. శ్రీనివాసులు మాట్లాడుతూ ధరణి వచ్చినప్పుడు రైతులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని ఎన్నో మార్లు రైతులతో ఆందోళన కార్యక్రమాలు నిర్వహించిన ప్రభుత్వ అధికారులు, రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. కొల్లాపూర్ తాలూకాలోని అన్ని గ్రామాలలో భూ సమస్యలు అధికంగా ఉన్నాయని రైతులు ఘర్షణలు పడి పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరుగుతున్నారని రాష్ట్ర ప్రభుత్వం ధరణిలో అన్ని ఆప్షన్స్ ఇచ్చి రైతులకు మేలు చేయాలని ఆయన అన్నారు.. కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం కోడేరు మండల అధ్యక్షులు పి శివశంకర్, రైతు సంఘం నాయకులు ఎల్లస్వామి, లింగస్వామి, లింగమయ్య రైతులు పాల్గొన్నారు.

ఎమర్జింగ్ టెక్నాలజీలపై శిక్షణ

- టీటా దశాబ్ది ఉత్సవాలు
- 10వేల మందికి ఉచిత శిక్షణ
- టీటా, నాస్కాం ఒప్పందం



నవ తెలంగాణ- మక్తల్

ఐటీ రంగంలో ఉద్యోగాలు పొందాలని కలలు కంటున్న విద్యార్థులకు తెలంగాణ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అసోసియేషన్ (టీటా) కొత్త సంవత్సరంలో తెలిపింది. టీటా దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా 6 కీలక అంశాల్లో పదివేల మందికి శిక్షణ ఇచ్చేందుకు నాస్కాంతో ఒప్పందం కుదుర్చుకుంది. ఫ్యూచర్ స్కిల్స్ ప్రైమ్ పేరుతో అందించనున్న ఈ శిక్షణకు చెందిన ఒప్పందం టీహబ్ వేదికగా నేడు కుదిరింది. ఈ మేరకు నాస్కాం సీఈఓ కీర్తి సేథ్ , టీటా గ్లోబల్ ప్రెసిడెంట్ సందీప్ మఖ్తల, మౌక్తిక్ టెక్నాలజీ డైరెక్టర్ శ్రీకాంత్ నివర్తి అంగీకార పత్రాలపై సంతకం చేశారు.టీటా ఏర్పడి పది సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా నాస్కాం- టీటా ఒప్పందం కుదుర్చుకున్నాయి. 18 సంవత్సరాలు నిండి గ్రాడ్యుయేషన్ పూర్తయిన , చదువుతున్న వారికి 6 కీలక అంశాలలో శిక్షణ ఇవ్వనున్నారు. నేషనల్ ఆక్యుపేషనల్ స్టాండర్డ్స్ ప్రకారం అందించే ఈ శిక్షణ ఎంతో ఉపయుక్తంగా ఉండనుంది. నాస్కాం- టీటా - మౌక్తిక్ సంస్థలచే అందించే శిక్షణ ప్రత్యక్షంగా బోధిస్తారు. 6 రోజుల పాటు నేరుగా శిక్షణ అందించి అక్కడే పరీక్ష నిర్వహిస్తారు. థర్డ్ పార్టీ ఎగ్జామ్ విధానంలో ఉత్తీర్ణులు అయిన వారు శిక్షణ అనంతరం సర్టిఫికేట్ పొందుతారు. దీంతోపాటుగా నాస్కాం కెరీర్ సర్వీస్ పోర్టల్‌లో ఈ సర్టిఫికేట్ అప్ ఈ లోడ్ చేయబడుతుంది. దీని ద్వారా విద్యార్థులు విస్తృత అవకాశాలు పొందుతారు. ఆసక్తి కలిగిన డిగ్రీ, ఇంజినీరింగ్ కాలేజీలు, యూనివర్సిటీలు ఈ కోర్సుకు 8123123434 / 6300368705 ఫోన్ నంబర్ల ద్వారా నమోదు చేసుకోవచ్చు.ఈ ఒప్పందం సందర్భంగా నాస్కాం ఎస్ఎస్‌సీ సీఈఓ కీర్తి సేథ్ మాట్లాడుతూ, నాస్కాం శిక్షణ కార్యక్రమానికి టీటా ముందుకు రావడం పట్ల అభినందనలు తెలుపుతున్నానని పేర్కొన్నారు. పట్టణాలకు చెందిన వారికే కాకుండా గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులకు కూడా స్కిల్లింగ్ ప్రోగ్రాంలు చేసి ఉపాధి నైపుణ్య అవకాశాలు కల్పించిన టీటా ద్వారా తమ ఫ్యూచర్ స్కిల్స్ ప్రైమ్ ప్రాజెక్టు పూర్తి విజయవంతం కానుందని ధీమా వ్యక్తం చేశారు. ఐటీ రంగంలో రాబోయే కాలంలో పెద్ద ఎత్తున అవకాశాలు ఏర్పడే రంగాలుగా (ఎమర్జింగ్ టెక్నాలజీ) 6 అంశాలలను కేంద్ర ప్రభుత్వం గుర్తించింది. క్లౌడ్ కంప్యూటింగ్ , సైబర్ సెక్యూరిటీ , ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, బిగ్ డేటా అనలిటిక్స్, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ , యూజర్ ఎక్స్‌పీరియన్స్ మేనేజ్మెంట్ అనే 6 అంశాల్లో 2025 నాటికి 25లక్షల మంది నిపుణుల కొరత ఏర్పడుతుందని అంచనా వేస్తున్నారు. ఈ నేపథ్యంలో టీటాతో కలిసి తెలంగాణలో నాస్కాం ఫ్యూచర్ స్కిల్ ప్రైమ్ శిక్షణ అందించనుంది. టీటా గ్లోబల్ ప్రెసిడెంట్ సందీప్ మఖ్తల ఈ సందర్భంగా మాట్లాడుతూ నాస్కాం, మౌక్తిక్ సంస్థలు తమ సంస్థ కృషిని గుర్తించి ఎంఓయూ కుదుర్చుకునేందుకు ముందుకు రావడం సంతోషకరమన్నారు. ఈ శిక్షణ పట్ల ఆసక్తి కలిగి ఆడిటోరియం, ల్యాబ్, ప్రొజెక్టర్ వంటివి సౌకర్యాలు ఉన్న సంస్థలు 8123123434 ద్వారా తమను సంప్రదించవచ్చునని తెలిపారు.

సీఎం సహాయనిధి చెక్కులందజేత



నవతెలంగాణ- ధరూర్

గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గద్వాల మండలం పరిధిలోని రేకుల పల్లి, మరియు ధరూర్ మండలం పరిధిలోని రేవుల పల్లి గ్రామంలో సంబంధించిన సీఎం సహాయం నిధి చెక్కులను లబ్ధిదారులు మాస్టర్ నిష్షత్ 44,000 కి రూపాయలు చెక్కులను చికిత్స నిమిత్తం. విజయ లక్ష్మి 40,000 రూపాయలు చెక్కులను చికిత్స నిమిత్తం. ఎమ్మెల్యే బి క్రిష్ణ మోహన్ రెడ్డిగ చేతుల మీదుగా సీఎం సహాయ నిధి అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ బియస్ కేశవ్, జిల్లా గ్రంధాలయ ఛైర్మన్ జంబు రామన్ గౌడ, ఎంపీపీ విజయ్, ఉపసర్పంచ్ చంద్ర రాములు , టిఆర్ఎస్ పార్టీ నాయకులు హనుమంతు రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఇంగ్లీష్ పై విద్యార్థులకు పోటీ పరీక్ష

నవతెలంగాణ- నర్వ

ఇంగ్లీష్ సబ్జెక్టు పట్టు పై విద్యార్థులకు ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్,భారతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నర్వ మండల కేంద్రంలో మండల స్థాయి పోటీ పరీక్ష ను శనివారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయా పాఠశాలల విద్యార్థులకు ఇంగ్లీషులో వివిధ అంశాలపై పరీక్షలు నిర్వహించారు. అదేవిధంగా ఇంగ్లీషులో కథలు, ఉపన్యాసాలు తదితర కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులకు పోటీ పరీక్షలు నిర్వహించారు. పరీక్షలలో ప్రతిభా కనబరిచిన విద్యార్థులకు మొదటి, రెండవ, బహుమతులను అందజేశారు. ఈ పోటీ పరీక్షలు జిల్లా స్థాయిలో కూడా నిర్వహించారు.మండల స్థాయిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలకు పంపించడం జరుగుతుందని ఎంఈఓ లక్ష్మీనారాయణ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇంగ్లీషు ఉపాధ్యాయులు బషీర్ అహ్మద్,ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, సీఆర్పీలు నరసింహులు, రోజా, విద్యార్థులు పాల్గొన్నారు.

గుండెపోటుతో అంగన్వాడి టీచర్ మృతి

నవ తెలంగాణ -నారాయణపేట టౌన్



పేట మండల పరిధిలోని జలాల్పూర్ గ్రామానికి చెందిన అంగన్వాడీ టీచర్ అములమ్మ శనివారం గుండెపోటుతో మృతి చెందారు. ఆమె భౌతిక కాయనికి సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జి. వెంకట్రామరెడ్డి , బలరామ్ లు నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పణి ఒత్తిడి తట్టుకోలేకనే అములమ్మ చనిపోయినట్లు తెలిపారు. అంత్యక్రియలకు 25 వేల రూపాయలు ఇవ్వాలని కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని ఐ సి డి ఎస్ పిడి వేణుగోపాల్ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.

8 మంది బాల కార్మికులకు విముక్తి

నవ తెలంగాణ -నారాయణపేట టౌన్

నారాయణపేట ఎస్పిఎన్. వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు శనివారం పేట పట్టణంలో ఆపరేషన్స్ స్మైల్ కార్యక్రమంలో భాగంగా పోలీస్ బృందం పట్టణంలో 8 మంది బాల కార్మికులు వివిధ షాపులలో వెల్డింగ్, మెకానిక్ ,గృహ నిర్మాణాలలో బాల కార్మికులుగా పనిచేస్తున్న వారిని పోలీసులు గుర్తించి పట్టుకున్నట్లు ఎస్పీ తెలిపారు. ఆపరేషన్ స్మైల్ బృందం దాడులు నిర్వహించి బాల కార్మికులను పట్టుకుని సిడబ్ల్యుసి కార్యాలయంలో అప్పగించినట్లు తెలిపారు. అనంతరం చైల్డ్ వెల్ఫేర్ కమిటీ ముందు పిల్లలను హాజరు పరిచి పిల్లల తల్లిదండ్రులకు పిల్లలకు కౌన్సిలింగ్ ఇవ్వడంతో పాటు బాల కార్మికులను పనిలో పెట్టుకున్న వారికి జరిమానా విధించడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బాల్యం ఎంతో విలువైనదని ఈ వయసులో వారికి తగిన సూచనలు ఇస్తూ ఆటపాటలతో చదివించడం ఎంతో ముఖ్యమని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య అందిస్తున్నారని ప్రజలు పిల్లల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని వారిని ప్రభుత్వ బడిలో చేర్పించాలని తెలిపారు. జిల్లాలో ఎక్కడైనా బాల కార్మికులుగా పనిచేస్తున్నట్లు తెలిస్తే వెంటనే డయల్ 100 కు ఫోన్ చేసి పోలీసువారికి సమాచారం ఇవ్వాలని ఎస్పీ సూచించారు.

